# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 01, మే 2025 16 పేజీలు




## ధాన్యం కొనుగోళ్లలో అవాంతరాలు కలగకుండా చూడాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

16వ పేజీలో...

## ప్రపంచ కార్మికులారా ఏకంకండని..

# నినదించిన రోజు

### 8 గంటల పనిదినం కోసం సాగిన పోరు

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:** మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం.తమ హక్కుల కోసం రక్తార్పణం చేసి కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచానికి వెలుగులు అందించిన ఘనత మే డే కు ఉంది . నాడు 8 గంటల పనిదినం కోసం పోరాడారు. ప్రాణాలను త్యాగం చేసి కార్మికులు ప్రపంచానికి చీకటిని చెరిపివేసి వెలుగులు అందించారు. వారి పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం .19వశతాబ్దంలో పెట్టుబడిదారులు కార్మికులను చేస్తున్న దోపిడీని గ్రహించిన మార్క్సిస్టు మూల పురుషుడు కార్ల్ మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకం కండి ... పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప .. అని ఇచ్చిననినాదంతో కార్మికుల్లో ఉవ్వెత్తున స్పందన వచ్చింది. ఇంగ్లాండ్ యురోపియన్ దేశాల్లో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో అటు కార్మికరంగం అంతే వేగంగా విస్తరించింది. ఈ పారిశ్రమిక విప్లవం ప్రారంభ దినాల్లో శ్రామికులను, యాజమాన్యాలు, బానిసల్లా పనిచేయించుకునే వారు.





కార్మికులకు కనీస సౌకర్యాలు తగిన వేతనం కల్పించక పోగా రోజుకు 18 నుండి 20 గంటలు పని చేయించే వారు. దీంతో కార్మికులు మొదటి సారిగా 1806లో తిరుగుబా టు చేశారు. బ్రిటన్లో ప్రారంభమైన ఈ తిరుగుబాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటు యూరప్, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలకు

చికాగో కార్మికులు చిందించిన రక్తంతో ఆవిర్భవించిన అరుణపతాకం

ప్రపంచ కార్మికుల్లో చీకటి తొలగిన రోజు..

ఊరు వాడల్లో అరుణపతాకాల రెపరెపలు

నేడే మేడే



2వ పేజీలో...



16వ పేజీలో...

## ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సీఎంఆర్ఎఫ్ కింద రూ.1070 కోట్ల ఆర్థిక సహాయం..

71 మంది లబ్ధిదారులకు రూ.23.33 లక్షల చెక్కులు పంపిణీ



**కూసుమంచి, ఏప్రిల్30, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామినిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో రూ.1070 కోట్ల రూపాయల ఆర్థిక

## బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



16వ పేజీలో...




## ప్రపంచ కార్మికులారా ఏకం కండని నినాదించిన రోజు

(మొదటి పేజీ తరువాయి..)

పాకింది. 8 గంటల పనిదినం 8గంటల నిద్ర, 8గంటల విశ్రాంతి కావాలంటూ అటు యూరప్ లోను .ఇటు అమెరికా లోని కార్మికులు ఉద్యమబాట పట్టారు. ఈ తిరుగుబాటు మొత్తానికి అమెరికా ఫెడరేషన్ ఆఫ్ లేబర్స్ యూనియన్ నాకకత్వం వహించింది. చికాగో నగరంలో 1886 మే 1న హే మార్కెట్ ప్రాంతంలో కార్మికులు తమ హక్కుల కోసం భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ర్యాలీని చెదరగొటేందుకు అమెరికా ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పింది. దీంతో రెచ్చిపోయిన పోలీసులు ప్రదర్శనపై కాల్పులు జరిపారు. నలుగురు వారకులు తుపాకీ తుటాలకు బలయ్యారు. కాల్పులకు వ్యతిరేకంగా మే 4న మరో నిరసన సభను ఏర్పాటు చేశారు. ఈ సభను చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసులు మరోసారి తమ ప్రతాపాన్నిచూపారు. స్వైర విహారం చేశారు. దీంతో చికాగో లోని మే మార్కెట్ రక్తంతో తడిసి పోయింది. ఆ కార్మికులు చిందించిన రక్తం తో తడిసిన జెండా అరుణ పతాకమైంది. ఆ విధంగా మే 1 ప్రపంచ కార్మిక వర్గ విప్లవపోరాటం ఉద్యమ చరిత్రలు రక్తాక్షారాలతో లిఖించబడింది. ఆనాటి పోరాటాలు ఒక్క చికాగో నగరమే గాక ప్రపంచ నలుమూలాలకు ఎగబాకింది. భారతదేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్ లో 1862లో సమ్మె చేశార అప్పటి వరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసే వారు అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలక వర్గానిక చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము అన్ని గంటలు పని చేస్తామని డిమాండ్ చేశారు. కాగా అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. 1923లో మొదటిసారి భారతదేశంలో మే డే పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడం మూలంగా అప్పటించే కార్మికవర్గం లో చైతన్యం పెరగడం మొదలైంది. ఆ రకంగా మొదలైన మే డే నాటి నుంచి మన దేశంలో వామపక్షాల ఆధ్వర్యంలో కార్మికులు ఉత్సవాలు జరుపుతున్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సిపిఎం, సిపిఐ, ఎంఎల్ పార్టీ లతో పాటు వివిధ పార్టీల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ను ఘనంగా జరుపుతారు.మే డే పతాకాలను ఆవిష్కరిస్తారు. పారిశ్రామిక ప్రాంతాల్లో ఊరు వాడ వీధి వీధినా ఎర్రజెండాలతో అలంకరించి సభలు, సమావేశాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. కాంగ్రెస్, టిఆర్ ఎస్. బిజెపి పార్టీ కార్మిక సంఘాలు సైతం మే డే ఉత్సవాలు జరుపనున్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

### -మంత్రి సీతక్కకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో వినతి

బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని బుధవారం రాష్ట్ర మంత్రి సీతక్కకు తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, బయ్యారం



మండల అధ్యక్షుడు అలెం కృష్ణల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడా కార్పోరేట్ శక్తులకు ఖనిజ సంపదను అప్పగించడానికి అడవుల్లో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయించడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారు 20వేల మందితో ఆదివాసి గిరిజనులను అతికిరాతరంగా చంపడం న్యాయసూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్‌ల ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 80శాతం మంది పేద ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై నిర్భందాన్ని ప్రయోగిస్తూ చంపివేస్తున్నారన్నారు. ఒక పక్క శాంతి చర్చలు జరుపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ అడవులను ఖాళీ చేసి దోపిడిదారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ, అమిత్‌షా పాలన సాగిస్తున్నారని భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసి నాయకులు పాల్గొన్నారు.

ఏజెన్సీ లో ఎరువులు పురుగుమందుల షాపుల దందా...ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మనీ లాండరింగ్ పాల్పడుతున్న గిరిజనేతర వ్యాపారులు...మన్యంలో ఆర్థిక దోపిడీకి పాల్పడి లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్న ఎరువులు పురుగుమందుల వ్యాపారులు.గిరిజనేతరుల ఎరువుల పురుగు మందుల షాపుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తాటి.నాగరాజు.ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వ్యాపారంతో అమాయక ఆదివాసీలను, చిన్నకారు, సన్నకారు రైతులను ఆర్థికంగా దోచుకుంటున్న గిరిజనేతర వ్యాపారస్తుల అక్రమాలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి.నాగరాజు మండిపడ్డారు.బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ !! బి గెస్ట్ అతిథి గృహంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉయిక గోపి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి.నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ టి ఆర్, 1/70 చట్టానికి విరుద్ధంగా నూగురు వెంకటాపురం,వాజేడు మండలాల్లో ఏజెన్సీ చట్టాల నిబంధనలను ఉల్లంఘించి గిరిజనేతరులకు అధికారులు ఎరువుల,పురుగు మందులు, విత్తనాల విక్రయాల షాపులకు లైసెన్సులు ఎలా ఇచ్చారని తాటి.నాగరాజు అధికారులను ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతంలో సొంతంగా వ్యవసాయానికి పెట్టుబడి పెట్టలేని రైతులను గిరిజనేతర వ్యాపారులు పిలిచి పెట్టుబడి పెడతామని మీరు వ్యవసాయం చేసుకోమని ముందుగానే నగదు ఇచ్చి వ్యవసాయ చేయించి ఎరువుల, పురుగు మందులు, విత్తనాలు ఇచ్చి పెట్టుబడి పెట్టి ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అధిక ధరలకు విక్రయిస్తూ,ఎరువుల షాపుల్లో ఉన్న తెల్లనోట్ పుస్తకాలలో ఏజెన్సీ ప్రాంత చట్టాలను కాలరాస్తూ అధిక వడ్డీతో లెక్కలు రాసుకొని పంట పండకపోయిన, పండిన పంటకు మద్దతు ధర లేక నష్టపోయిన రైతులకు గిరిజనేతర ఎరువుల షాపుల యజమానులు తెల్ల కాగితాలలో రాసిన దానికంటే అధికంగా చక్రవడ్డీ వేసి గిరిజన ప్రాంత రైతులకు డబ్బులు మిగలకుండా దోచుకొని వారి ఆర్థిక ఎదుగుదలకు గొడ్డలి పెట్టుల మారారని తాటి.నాగరాజు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో వడ్డీ వ్యాపారాలు లేకపోయినా రైతులను మోసగించి పెట్టుబడి పేరుతో ఎరువులు ఇచ్చి రైతులు నిండా ముంచిన ఎరువుల షాపుల్లో, వాటి యజమానులు వారికి అధిక లాభం వచ్చేలా ఉన్నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నకిలీ పురుగు మందులు ఇవ్వడం వల్ల పంట పండక రైతులకి తీవ్రమైన నష్టం కలిగించిన గిరిజనేతరుల ఎరువుల షాపుల యజమానుల పై క్రిమినల్ కేసు పెట్టి లైసెన్సులను రద్దు చేయాలని తాటి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శులు బొగ్గుల.సమ్మయ్య, శ్యామల.వెంకటేశ్వర్లు,జిల్లా ఎస్టి గౌరవ అధ్యక్షులు పీర్ల.మల్లికార్జునరావు,శ్యామల.ప్రసాద్ కుర్సా. రామకృష్ణ, మడకం.సమ్మయ్య,శ్యామల.లక్ష్మయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో జిల్లా మూడవస్థానం

**- ఫలించిన విజయోస్తు లేఖ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జనగామ జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఒకప్రకటన లో తెలిపారు.ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులందరిని, అలాగే కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తెచ్చి పెట్టిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం విజయోస్తు కార్యక్రమంతో పక్కా ప్రణాళికతో ముందుకెళ్ళిందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. 98.81శాతంతో ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్రంలో జిల్లాకు మూడవ స్థానం దక్కిందన్నారు. ఫలితాల్లో బాలికలదే హవా అని...ఉత్తీర్ణతలో బాలురు 98.40శాతం, బాలికలు 99.20శాతం సాధించారన్నారు. ఈ ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్యశాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాగా కృషి చేశారని ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పరీక్షలకు సంబందించి జారీచేసే ప్రతీ ఆదేశాన్ని పక్కాగా అమలు చేశారన్నారు.విద్యార్థులకు ఒత్తిడి ఊసే లేకుండా ప్రైవేట్‌కు దీటుగా గట్టి పోటీ ఇచ్చేలా తీర్చిదిద్దామ్మన్నారుప్రత్యేక తరగతుల తో పాటు. విద్యార్థులు ఏ సబ్జెక్ట్‌లో అయితే కాస్త వెనుకబడి ఉంటారో అలాంటి వారిపైన ప్రత్యేక దృష్టిపెట్టి ఆయా సబ్జెక్ట్ లో వారికి పట్టు వచ్చేలా చూసామన్నారుసబ్జెక్టులన్నీ రివిజన్‌తోపాటు శిక్షణ, పరీక్షలు నిర్వహించి...వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టు వారీగా రివిజన్ చేయించి..వారి సందేహాలను నివృత్తి చేసేలా ఉపాధ్యాయులు ప్రతీక్షణం పరిశీలించారన్నారు.వెనకబడిన విద్యార్థులు సైతం చదువులో రాణించి వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా పక్కా ప్రణాళిక తో విద్యార్థులను సన్నద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.విద్యాసంవత్సరం ఆరంభం నుంచే విజయోస్తు కార్యక్రమాన్ని రూపొందించి..విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించామని..తొందరగా సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనంచేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించామన్నారు.ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి.. స్థాయిల వారీగా విద్యార్థులను సమూహాలుగా విభజించి, రోజువారి లక్ష్యాలతో బోధించేలా ఉపాధ్యాయులకు తగు ఆదేశాలు ఇచ్చామన్నారు పదవ తరగతి విద్యార్థులపైన కలెక్టర్ స్పెషల్ ఫోకస్ అకాడమీక్ ఆరంభం నుంచే పదవ తరగతి విద్యార్థుల మీద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించారు సిలబస్ ఎంతవరకు అయ్యింది అని ఎప్పటికప్పుడు జూమ్ మీటింగ్ ద్వారా కలెక్టర్ సమీక్షించేవారు వెనుకబడిన విద్యార్థుల మీద దృష్టి పెట్టారు. ప్రతీ నెల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల పురోగతిని అడిగి తెలుసుకునేవారుఅలాగే విజయోస్తు స్మార్ట్ మెటీరియల్ పేరు తో గణితం పుస్తకాన్ని ప్రతీ పదవ తరగతి విద్యార్థికి అందించారుప్రతీ విద్యార్థినిని ప్రతీ ఉపాధ్యాయుడు దత్తత తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు.ప్రతీమండలంలో ప్రేరణ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి.. తానుకూడా పాల్గొని విద్యార్థులకు సబ్జెక్ట్ నిపుణుల ద్వారా ప్రోత్సహించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా పదవ తరగతి పరీక్ష ల్లో ఉత్తమ ఫలితాలు ఎలా సాధించాలి అనేదానిపై ప్రతీవిద్యార్థికి పంచ సూత్రాలతో విజయోస్తు లేఖను అందించారు.పదవ తరగతి విద్యార్థులతో ఎప్పటికప్పుడు పాఠశాల లను సందర్శించి ముఖాముఖీగా ఎలా చదువుతున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకునే వారు జిల్లా లో ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు మాక్ పరీక్షలను నిర్వహించారు.

**- కలెక్టర్‌ను కలిసిన విద్యాశాఖ అధికారులు..:**

పదవ తరగతి ఫలితాల్లో మూడవ స్థానం జిల్లా కి వచ్చినందున జిల్లా విద్య శాఖ అధికారులు క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలిసి స్వీట్‌లు అందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ విజయోస్తు సంబరాలను మే 2న నిర్వహించనున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌చే రావి మొక్క నాటించిన వన ప్రేమికుడు సమ్మయ్య

నెక్కొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మండల తాహసిల్దార్ రాజకుమార్ వారి ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిద్య అవార్డు గ్రహీత వన ప్రేమికుడు సమ్మయ్య జిల్లా కలెక్టర్ సత్యశారదా చేతుల మీదుగా రావి మొక్క నాటారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడకు పశువులకు పక్షులకు చెట్లే జీవనాధారమన్నారు. స్వయం కృషితో కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు తను నాటుతూ ఇతరులతో నాటించినవి మొక్కలకు సంరక్షణ చేసి నీళ్లు పోసి చెట్లను పెంచడం భవిష్యత్ తరాలకు ఉపయోగప డడానికి మంచి నిర్ణయం తీసుకు న్నారని సమ్మయ్యను అభినందించారు. నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# జీతాలు పెంచకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## - సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరిక

### -సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష, భారీ ధర్నా

**కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**





సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమకు గుర్తింపు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రమలు గుర్తించి జీతాలు వెంటనే పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ నిరసన దీక్షను చేపట్టి అనంతరం హెడ్ ఆఫీస్ ముందు భారీ ధర్నాను నిర్వహించడం జరిగింది,. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ... గత నాలుగు నెలల నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచుతున్నామని, శుభవార్తా త్వరలోనే చెబుతామని మోసం చేయకుండా కళ్ళ బొల్లి మాటలు ఆపి వెంటనే ప్రకటన చేయాలని కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ప్రకటన చేయాలని కోరుతూ దశలవారీగా కాంట్రాక్టు కార్మికులు ఉద్యమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు సింగరేణి ప్రధాన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి యూనియన్ల అన్నింటి తరఫున వినతి పత్రాలు మన గోడు చెప్పినప్పటికీ త్వరలోనే జీతాలు పెంచుతామని అని ప్రకటన చేసి సంవత్సరం గడుస్తున్న నేటికీ ఒక్క ప్రకటన కూడా జీతాల విషయంలో చేయకుండా ఎటువంటి పురోగతి లేదని వారు విమర్శించారు గత నాలుగు నెలల నుండి సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్‌ని కలిసి జేఏసీ నాయకులు కోదండరాంతో చర్చలు జరిపినప్పటికీ ఎటువంటి మార్పు లేదని ప్రకటన చేస్తామని చెప్పి రోజులు గడుస్తున్నాయి తప్ప కార్మికులకి ఎటువంటి శుభవార్త ఎందుకు చెప్పలేదని వారు ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాల కమిటీ వేసి ప్రకటిస్తామని ఇదిగో ప్రకటిస్తాము అదిగో ప్రకటిస్తాము అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప కాంట్రాక్టు కార్మికుల శ్రమను మాత్రం గౌరవించట్లేదని వారు విమర్శించారు సింగరేణి స్ట్రక్చర్ మీటింగ్ లో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల గురించి చర్చించకుండా జీతాలు వైద్య సదుపాయాలు కార్మికులకు ఇచ్చే సౌకర్యాల పట్ల ఎటువంటి ప్రకటన చేయకుండా ఆ మీటింగ్ ను ముగించి మళ్లీ కాంట్రాక్టు కార్మికులకు నష్టం చేకూర్చారని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, కార్యదర్శి జాటోత్ కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబీ శౌరి, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఏ ఐ ఎఫ్ టి యు రత్నకుమార్ ,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, డి వీరన్న, నందిపాటి రమేష్, గోపాల్ రావు ,సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు దూలం శ్రీనివాస్ దూలం శ్రీనివాస్ కే బ్రహ్మాచారి డి వీరన్న రాజశేఖర్ చంద్రశేఖర్ సక్రం రాజేష్ శంకర్ విజయ్ ఉప్పెర్ల ప్రశాంత్ శంకర్ మల్లేష్ రవి సమ్మయ్య రాణి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# మిడతల బీభత్సం...

## - మామిడి తోటపై లక్షల్లో గుంపులు గుంపులుగా మిడతలు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం ఓ ప్రైవేట్ నర్సరీలో నీ మామిడి తోట. జామాయిల్ తోటపై మిడతలు బీభత్సం సృష్టించాయి. లక్షల్లో మిడతలు గుంపులు గుంపులుగా చేరి శబ్దాలు చేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శేషగిరినగర్ లోని ఓ నర్సరీ పక్కన గల జామాయిల్ తోటలోకి భారీగా వచ్చిన మిడతల దండు కమ్ముకుంది. మిడతల శబ్దానికి భయాందోళనలో రైతులు, స్థానికులు ఉఆన్నరు. ఈ సందర్భంగా నర్సరీ రైతు మాట్లాడుతూ... బుధవారం ఉదయాన్నే తోట వద్ద కు వచ్చిన సమయంలో పెద్ద శబ్దంతో లక్షలాదిగా మిడతల దండు వచ్చిందని, తాను తోటలోకి వెళ్లడంతో అవి వెళ్లిపోయాయని, పక్కనే ఉన్న జామాలు చెట్లకు అంటిపెట్టుకొని ఉండి శబ్దం చేస్తున్నాయని వాటి శబ్దానికి భయం కలిగినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులకు సమాచారం ఇచ్చానని, మిడతల నుంచి పంట నష్టం జరగకుండా, నర్సరీ లోని మొక్కలు పూలు పాడవకుండా చూడాలని కోరారు.

# ఆర్ఎస్సైకి పదవీ విరమణ సన్మానం

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**




మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో 1987 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుల్‌గా భర్తీ అయిన ఎమ్. పకీరి స్వామి 39 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కొంత కాలం సర్వీస్ చేశారు. తన సర్వీస్ ముగియడంతో బుధవారం పదవి విరమణ పొందటం జరిగింది, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీధర్ రాజా, యచ్. అబ్దుల్ రషీద్ బెటాలియన్ ఆఫీసులో వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ... ఇన్ని రోజులు ఏఆర్ఎస్సైగా పోలీసు ఉద్యోగంలో విధులు నిర్వర్తించి ,సేవలు అందించి , పదవి విరమణ తర్వాత తన శేష జీవితాన్ని కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యుల అందరి సమక్షంలో వారిని ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఆర్. ఐ లు, ఆర్. ఎస్.ఐ లు, బెటాలియన్ పోలీస్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

# జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన ఈసం లోకేష్ రామ్ చరణ్

**కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన ఈసం లోకేష్ రామ్ చరణ్ జాతీయ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. మహారాష్ట్రలో విదర్భ ప్రాంతంలో అముచ్చర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మే 9వ,తేదీ నుంచి 12 వరకు జాతీయస్థాయిలో పోటీలు నిర్వహిస్తుంది. అందులో పాల్గొనే తెలంగాణ అండర్20 జట్లను సర్దార్ పటేల్ స్టేడియంలో ఎంపిక చేశారు. మొత్తం 90 మంది క్రీడాకారులు పలు జిల్లాల నుంచి పాల్గొన్నారు. జాతీయ పోటీలకు ఈ. లోకేష్ రామ్ చరణ్ ఎంపిక కావడం పట్ల కామేపల్లి మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, కెప్టెన్ బంజర, బిల్లుడు తెరప గ్రామాల వాసులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. లోకేష్ రామ్ చరణ్ క్రీడా పోటీల్లో మరింతగా రాణించి ఉన్నత శిఖరాన్ని అధిరోహించి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

# నేరాలు-దారుణాలు

# గ్యాస్ సిలిండర్ సంఘటనలో మరో బాలుడు మృతి

**తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



కవల పిల్లల ఫైల్ ఫోటో

మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో సోమవారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో మృతిచెందిన వారి సంఖ్య మూడుకు చేరింది. గుత్తికొండ వినోద్‌కుమార్ ఇంట్లో గ్యాస్‌సిలిండర్‌కు నిప్పంటుకున్న సంఘటనలో నాయనమ్మ సుశీలతో పాటు కవలల్లో ఒకరైన తరుణ్ తేజ్ మృతిచెందగా, చికిత్స పొందుతూ వరుణ్ తేజ్ బుధవారం ఉదయం మృతిచెందాడు. ఈ సంఘటనలో వినోద్‌కుమార్ చెల్లెలి కుమార్తె పరిస్థితి కూడా విషమంగా ఉంది. ఈ మేరకు ముగ్గురికి బుధవారం రాత్రి దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేయడంతో మిట్టపల్లిలో విషాదం నెలకొంది. కవల పిల్లలను చూడటానికి చివరిసారిగా వందల సంఖ్యలో తరలిరాగా ఆ ప్రదేశమంతా ఆర్తనాదాలతో విషాదం నెలకొంది.

# నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొండపల్లి చంద్రశేఖర్ మృతి

**తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



ఫైల్ ఫోటో

మండల పరిధిలోని మిట్టపల్లి నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొండపల్లి చంద్రశేఖర్ (60) మృతిచెందారు. గత కొన్ని రోజుల నుండి హైద్రాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. చంద్రశేఖర్ గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా ఉండేవారు. దివంగత రాయల శేషగిరిరావుకు చంద్రశేఖర్ ప్రధాన అనుచరుడు. చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు కాగా ఆయన మరణ వార్త తెలియగానే రిటైర్ట్ వీఆర్ఓ కొండపల్లి సత్య ప్రసాద్, సోదరులు దాన సహన సంస్కారాలకు ఏర్పాట్లు చేశారు.

# సుబాబుల్ తోట దగ్ధం



**తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో విద్యుత్ తీగల వల్ల సుబాబుల్ తోటకు నిప్పంటుకోవడంతో మూడు ఎకరాల సుబాబుల్, ఎనిమిది మోటార్లు ధ్వంసం అయ్యాయని రైతు దొడ్డా రవి ఆరోపించాడు. దాదాపు తనకు రూ. 5 లక్షల నష్టం వాటిల్లిందని మరో ఏడాదిలో సుబాబుల్ పంట చేతికందే దశలో అగ్నికి ఆహుతి కావడం పట్ల తీవ్రంగా నష్టపోయాయని రైతు వాపోయాడు. కాలిన పంటను ఆపద వెంకట రామారావు, దొడ్డా చిన్న శ్రీను, శంకరయ్య సందర్శించారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్టు

**మధిర ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామ శివారులో ఉన్న సుబాబుల్ తోటలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 4,190 లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచనున్నట్లు ఆమె తెలిపారు.

## భద్రాచలంలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత ..83 శాతం

**-ప్రథమ స్థానంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని వై.హాసిని**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించిన పదవ తరగతి విద్యార్థుల ఫలితాల్లో భద్రాచలం మండల వ్యాప్తంగా 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 173 మంది విద్యార్థులు పరీక్షల రాయగా 144 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని వై.హాసిని 569/600 మార్కులు సాధించింది. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు 69 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా.. 63 మంది ఉత్తీర్ణత సాధించి 92 శాతాన్ని సంపాదించారు. స్కూల్ ఫస్ట్ వై. హాసిని (569),స్కూల్ సెకండ్ వి.జ్ఞాన వికాసిని (551), స్కూల్ థర్డ్ పి.లక్ష్మీకృష్ణ (531) స్థానాల్లో నిలిచారు. 500 కి పైగా మార్పులు సాధించిన విద్యార్థులు ఐదుగురు ఉండగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమల్ల రమ, ఉపాధ్యాయులు, విద్యార్థులని అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.




## పది ఫలితాల్లో ప్రవేటు పాఠశాలలదే హవా..

**-ప్రభుత్వ పాఠశాల్లో మెరుగుపడని ఫలితాలు**
**-మండల టాపర్ లాస్యలహరి**
**-ద్వితీయ స్థానంలో సత్యనారాయణ పురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని జాను**




చర్ల , ఏప్రెల్ 30,( ప్రభాతవార్త ): బుధవారం వెలువడిన పదవ తరగతి పరిక్ష ఫలితాలలో ప్రవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించారు.చర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో ఈ సంవత్సరం పదవ తరగతి పరిక్షలు 195 మంది విద్యార్థులు పరిక్షలు రాయగా 148 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించగా 47 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.ఇక ప్రవేటు పాఠశాలలు అయిన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో 59 మంది పరిక్షలకు రాయగా 59 మంది ఉత్తీర్ణత సాదించారు.గురుదేవ్ విద్యాయలంలో 53 మంది విద్యార్థులకు 53 ఉత్తీర్ణత సాదించారు.మండల టాపర్ గా రాహుల్ విజ్ఞాన్ విద్యార్థిని లాస్యలహరి నిలవగా ద్వితీయ స్థానంలో సత్యనారాయణ పురంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.జాను నిలిచింది.

## పది ఫలితాల్లో 100 ఉత్తీర్ణత సాధించిన మైనార్టీ గురుకుల బాలికలు

బూర్గంపహాడ్, మే1, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల వన్ నందు పదవ తరగతి ఫలితాలలో 100 ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో మొత్తం 39మంది విద్యార్థినులకు గాను 39మంది విద్యార్థినులు 100 ఉత్తీర్ణత సాధించారు. ఇందులో సీ.హెచ్.సాత్విక 548/600 , ఎస్ డి రిహానా 547/600, , రేష్మ 527/600 ఉత్తమ ఫలితాలు సాధించారు.12 మంది విద్యార్థినిలు 500 పైగా మార్క్స్ సాధించారు.వీరందరికీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి.వి గీతా జ్యోతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల కోఆర్డినేటర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ తర సిబ్బంది తల్లిదండ్రుల కు అభినందనలు తెలిపారు. అందరు విద్యార్థులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

**-నర్సాపురంలో వంద శాతం ఉత్తీర్ణత**




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి (ఎస్ఎస్‌సీ) పరీక్ష ఫలితాల్లో దుమ్ముగూడెం మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. దుమ్ముగూడెం మండలంలోని 98.16 పర్సంటేజ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దుమ్ముగూడెం మండలంలోని మొత్తం 488 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ... 484 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని నర్సాపురం గ్రామంలో సూదిరెడ్డి, నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. నర్సాపురంలో 61 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 61 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల నిలిచింది. ఇదిలా ఉండగా ... ఎస్ఎస్‌సీ పరీక్షల్లో తెలుగుమీడియంలోనే నర్సాపురం పాఠశాలలో చదువుతున్న వై.శ్రావ్య 526 మార్కులు సాదించి మండల టాపర్‌గా నిలిచింది. ఇంగ్లీష్ మీడియంలో ఏజీహెచ్ఎస్ మంగువాయిబాడువ చదువుతున్న పాల్వంచ చంద్రహాసిని 564 మార్కులు సాధించి ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ శ్రేణిలో నిలిచింది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులను 100 శాతం ఉత్తీర్ణత సాధించిన నర్సాపురం పాఠశాల విద్యార్థులను హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

## రైతులను మోసం చేస్తే సహించేది లేదు

**-ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ జాతీయ కన్వీనర్ కె. రంగారెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : మండలంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎప్పుడు లేని పెద్ద ఎత్తున సమస్యలను ఎదుర్కొంటున్నారని దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు కారణమని ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ ఏఐయుకేఎస్ కేంద్ర కన్వీనర్ కె.రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం ఏప్రిల్ 30 మండలం భద్రాచలంలో జరిగిన ఐక్య రైతు సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి మహాసభలు జరగగా రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సభకు అధ్యక్షత మునిగేలా శివ ప్రశాంత్, కాలం సుక్కయ్య వ్యవహరించగా... రంగారెడ్డి మాట్లాడుతూ రైతాంగం సరైన గిట్టుబాటు ధర లేక ఆదాయాలు పెరగక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయాలను వీడుతున్నారని ఆవేదన చెందారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీలన్నీ గాలికి వదిలేసారని రంగారెడ్డి ఆరోపించారు. దీని ఫలితంగానే రైతాంగం ఎప్పుడు లేనంతగా కష్టాలని సమస్యలను ఎదుర్కొంటున్నారని వ్యవసాయ రంగం మొత్తం సంక్షోపాలు అవుతుందని విమర్శించారు. అలాగే రైతులకు పేదోడు చేదోడువాదుడుగా పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులు కూడా సరైన పనులు లేక సరైన ఆదాయం లేక ప్రభుత్వాలు ఈ విషయంలో పట్టించుకోకపోవడం వల్ల వారి ఆదాయాలు పెరగడం లేదని వారి భద్రత గాలికి వదిలేయబడిందని ఆవేదన చెందారు. ఇట్టి పరిస్థితుల్లోనే రైతాంగంవ్యవసాయని వేడుతుండగా వ్యవసాయ కార్మికులు వలసలు పోతున్నారని గ్రామాలు వేలవేల పోతున్నాయని ఆవేదన చెందారు. ఇట్టి పరిస్థితుల్లో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ప్రజల్లో చొచ్చుకుపోయి పనిచేయాలని ప్రజా సమస్యలు తీసుకొని సమైకరించాలని చేయుచున్నవంతం చేయాలని, అందుకు ఈ మహాసభ తోడ్పడాలని సభలో ఎన్నికైన మండల కమిటీలు ముందుండి నడిపించాలని రంగారెడ్డి ఆకాంక్షించారు. ఈ సభకు ముందు పార్టీ జెండా, సంఘం జెండాను కే.కల్పన, పాలెం చుక్కయ్య ఎగరవేశారు.అనంతరం సభలో సంతాపం తెలియజేశారు. అదేవిధంగా శివన్న,తదితరులు పాల్గొని ప్రసంగించారు. రైతు సంఘం డివిజన్ నూతన కమిటీ 9 మందితో సభ్యులతో ఏర్పడింది. డివిజన్ కార్యదర్శిగా మడకం భీమరాజు, అధ్యక్షులుగా కల్లూరి శంకర్‌లు ఎన్నికవ్వగా ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ ఏడుగురు సభ్యులతో ఏర్పడింది. డివిజన్ కార్యదర్శి దాసరి సాయి, మండల అధ్యక్షుడిగా పాలెం సుక్కన్న ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సిమిడి సుజాత, కనితి శాంత, పీవోడ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి,సరళ , మడకం విడమ రాజు, షకీరా, శాంతక్క, ఆంధ్ర అయ్యా, తదితరులు పాల్గొన్నారు.




## నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్‌తో సత్కరించడం పట్ల హర్షం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రముఖ సినీ హీరో, రాజకీయ వేత్త నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు వరించి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతులమీదుగా సత్కరించడం పట్ల టీడీపీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50సంవత్సరాలు కళామాతల్లికి చేసిన సేవలకు ఆలస్యంగా నైనా గుర్తించి అవార్డు యివ్వటం ముదవాహం అన్నారు. ఈదశలోనైనా, సీనియర్ ఎన్. టీ. ఆర్‌కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న బిరుదు ప్రకటించి, తమ అలసత్వాన్ని సరిచేసుకోవాలని కోరారు.

## 10వ తరగతి ఫలితాలలో రాహుల్ విజ్ఞాన్ ప్రభంజనం





చర్ల, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.హాజరైన విద్యార్థులు 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై విజయబావుటా ఎగురవేశారు.కాగా మండలం లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల గా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం నిలిచింది. విద్యార్థిని బిట్రగుంట.లాస్యలహరి 564 మార్కులు సాధించి మండలం లో ప్రథమ స్థానంలో నిలవగా, గోగినేని వెస్లీ 545 పొంది పాఠశాల ద్వితీయ స్థానం, జవ్వాది స్నేహ శ్రీ 543 తృతీయ స్థానం సాధించారు. 500కు పైగా మార్కులు 25 మంది సాధించారు.. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి ఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వి.పి.సి శాస్త్రి, కొసరాజు హరిచరణ్, ప్రిన్సిపల్ వర్మ రాజు అభినందనలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో ఉమ్మడి జిల్లా గురుకులాలోని 98.68 శాతం ఉత్తీర్ణత

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఖమ్మం రీజియన్ లో నడపబడుతున్న పాఠశాలల విద్యార్థిని ,విద్యార్థుల యొక్క పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రీజియన్ లోని టిటిడబ్ల్యూయుఆర్‌జెసి భద్రాచలం, సుదిమళ్ళ, మణుగూరు, అన్నపురెడ్డిపల్లి ,కొత్తగూడెం ,వైరా కళాశాలలో 441 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 423 మంది పాసయ్యారని, 18 మంది ఫెయిలయ్యారని, 98.68 వచ్చిందని, టి టి డబ్ల్యూ యు ఆర్ జె సి దమ్మపేట, కే ఎస్ డి సైట్ ,గుండాల, ఎస్ఓఈ ఖమ్మం, టి టి డబ్ల్యూ యు ఆర్ జె సి సింగరేణి, తిరుమలయపాలెం కళాశాలలో బాలురు 409 మంది పరీక్షలు రాయగా 402 మంది పాసయ్యారని, 06 గురు ఫెయిల్ అయ్యారని, 98.90 పర్సంటేజ్ వచ్చిందని, గ్రాండ్ టోటల్ బాలురు బాలికలు కలిపి 850 మంది పరీక్షలు రాయగా 825 మంది పాసయ్యారని, 24 మంది ఫెయిలయ్యారని ,98.90 పర్సంటేజ్ వచ్చిందని ఆయన తెలుపుతూ, టీటీడబ్ల్యు యు ఆర్జెసి బాలికల కళాశాల వైరా లో చదువుతున్న బి.రమ్య 575 మార్కులు, ఎస్ ఓ ఈ బాలురు ఖమ్మం డి సంజీవ్ 576 మార్కులు, విశాల్ 574 మార్కులు వచ్చాయని, ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అక్రమంగా గోవుల తరలింపు

**-అడ్డుకున్న బహిరంగదళ్**



సారపాక, మే1, ప్రభాతవార్త: చర్ల నుంచి అక్రమంగా గోదావరి మార్గం గుండా గోవులను తీసుకొని వచ్చి ట్రాలీ పై తరలిస్తున్న సమాచారం మేరకు కోయగూడెం గ్రామ శివారు నందు బజరంగ్దళ్ నాయకులు స్థానికులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను వ్యాన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి గోవులను గోశాలకు తరలించారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ఏఎస్సై సోమేశ్వర రావు గారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు గారిని ఎస్పీ గారు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ, పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులను నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు గారి సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# న్యాయపదజాలంపై శిక్షణ తరగతులు

## - యువ న్యాయవాదులకు ప్రాథమిక నైపుణ్యాలపై అవగాహన

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:

న్యాయ వృత్తిలో భవిష్యత్తు ఆశావహంగా తీర్చిదిద్దుకోవాలనుకునే యువ న్యాయవాదులకు ప్రాథమిక న్యాయపదజాలంపై అవగాహన కల్పించేందుకు బుధవారం సాయంత్రం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "న్యాయపదజాలంపై శిక్షణ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ శిక్షణపై అవగాహన ఇస్తూ, న్యాయభాష అనేది సాధారణ భాషతో పోల్చితే ప్రత్యేకతను కలిగినదిగా పేర్కొన్నారు. న్యాయవాదులు వాడే ప్రతి పదానికి ప్రత్యేకమైన అర్థం ఉండటంతో, భాషలో కచ్చితత్వం ఉండాలన్నారు. న్యాయపరిజ్ఞానం పెరుగుదలలో పదజాలం ప్రాముఖ్యతను వివరించారు. భాష స్పష్టంగా ఉంటే ఆలోచనలు స్పష్టంగా ఉంటాయి, ఆలోచనలు స్పష్టంగా ఉంటే చర్యలు న్యాయబద్ధంగా ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా న్యాయరంగంలో తరచుగా వినిపించే ముఖ్య పదాలకు వివరణ ఇచ్చారు. శిక్షణ తరగతుల ద్వారా యువ న్యాయవాదులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చని సూచించారు. నోట్ బుక్ పెన్స్, మెటీరియల్ కూడా అందజేశారు, కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి కె. చిన్నికృష్ణ, క్రీడల సాంస్కృతిక కార్యదర్శి ఉప్పు అరుణ్, మహిళా కార్యదర్శి అడపాల పార్వతి, గ్రంథాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:



బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి, శివ కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు, దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న జిఎంలకు ఆత్మీయ సన్మానం

కొత్తగూడెం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:

సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బుధవారము నాడు సింగరేణి సంస్థలో వివిధ ఏరియాలో వివిధ హోదాలలో పని చేసి ప్రస్తుతము కార్పొరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లలో జిఎంలుగా పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ పొందుతున్న సందర్భముగా జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, ఎస్టీఓటు డైరెక్టర్ జి.కమలాకర్ భూషణ్‌లను డైరెక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి పి అండ్ పా) కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ... పలు పదవుల్లో సింగరేణి సంస్థలో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, మైనింగ్, మేనేజ్మెంట్ సర్వీస్ మరియు ఈ ఎం విభాగానికి వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(డబల్యూఎస్ ఈఎం) ఫిజరాల్డ్ జేసురత్నం, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయి బాబు, జిఎం(ఈ ఎం) ఓసిపి డివిజన్ సూర్యనారాయణ రాజు, జిఎం(ఈ ఎం) ఎస్.వి.రామ మూర్తి , జిఎం( ఆర్ డి) ఆర్.నారాయణ రావు , జిఎం(సిఎంసి) శ్రీనివాస రావు, సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం(సోలార్) జిఎస్ జానకి రామ్, జిఎం(ఈ ఎం) స్టోర్స్ ఎలిషా, జిఎం(హెచ్ఆర్డి) జి.రఘుపతి, జిఎం(ఐ పిఎం) ఎస్.మధుసుధన్ ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో సెయింట్‌జోసెఫ్ పాఠశాలల నూరుశాతం ఉత్తీర్ణత


రుద్రంపూర్, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:




బుధవారం విడుదలైన తెలంగాణ ఎస్ఎస్సీ ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థిని విద్యార్థులు సంచలనం సృష్టించారు. 500లకు పైగా మార్కులను 46మంది విద్యార్థులు సాధించారు అంతేకాకుండా అఫ్నన్ అహ్మద్ 581 / 600 పాఠశాల టాపర్ నిలిచాడు. ఈ విజయంతో గతం కంటే గొప్పగా అందరికన్నా మిన్నగా అన్నట్టుగా నిలిచింది. సెయింట్ జోసెఫ్ పాఠశాల ఈ అద్భుతమైన విజయం మా విద్యార్థుల కృషి సంకల్పం, అంకితభావం, మా ఉపాధ్యాయుల అవిశ్రాంత కృషి, తల్లిదండ్రుల నిరంతర మద్దతు ఈ విజయం ఒక ప్రతిబింబం, అత్యాధునిక విద్యా విధానాలు అత్యుత్తమ అకాడమిక్ ప్రోగ్రాం ఈ సంచలనాలకు మూలమని ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు.

# ఎంసీహెచ్‌లో వాటర్ ప్లాంట్‌కు తాగునీటి సదుపాయం

రుద్రంపూర్, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉన్న ఆర్ఓ ప్లాంట్ కు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించిన కొత్తగూడెం ఏరియా సింగరేణి సంస్థ శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజ్ సూపరింటెంట్ రాధ మోహన్ గారు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగుల నిమిత్తం ఆర్ఓ ప్లాంట్ ను నిర్మించామని, ప్లాంటుకు త్రాగు నీటి కొరకు ఏర్పాటుచేసిన బోరు నుండి వస్తున్న నీటి ద్వారా తరచుగా ఆర్ఓ ప్లాంట్ పాడవుతుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారికి అభ్యర్థన చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన కొత్తగూడెం ఏరియా జిఎం గారు త్రాగునీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత సివిల్ అధికారులకు ఆదేశించడం జరిగింది. దాదాపు లక్ష రూపాయల వేయంతో రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డ నుండి సింగరేణి నూతన త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. అలాగే ఈ యొక్క త్రాగునీటి పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ మరియు వారి బృందాన్ని అభినందించడం జరిగింది.

# పదో తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థుల ప్రభంజనం

**- 593 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు సాధించిన రిషికశ్రీ**

**- సమావేశంలో విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**






నేటి ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఎప్పటిలాగే త్రివేణి విద్యార్థులు తమ సత్తా చాటారు. టాప్ మార్కులను సాధించి తమ ప్రతిభను చూపారు. ప్రగతి ఫలాల తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందుబి మోగించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మీడియాతో మాట్లాడుతూ... తమ విద్యార్థులు గత ఎస్ఎస్‌సీ గ్రేడ్‌లో మేమే, నేటి మార్కుల్లో కూడా మా త్రివేణి ముందంజలో ఉందని నిరూపించుకుందని, ఎస్ఎస్‌సీ మార్కుల ప్రకారం 600 మార్కులకు గాను మా విద్యార్థిని రిషికశ్రీ 593 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఇవేకాకుండా 590, 587, 587,587,586,586,586,586,584,583,583,583,582,582, 581,581,581,581,580,580,580 ఆపైన సాధించిన వారు 22 మంది, 570 పైన సాధించిన వారు 42 మంది సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలు సాధించి త్రివేణిని మొదటి స్థానంలో నిలిపారు. కొత్తగూడెంలోని త్రివేణి స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి కొత్తగూడెం త్రివేణి ఖ్యాతిని చాటిచెప్పారు. 580 పైన నలుగురు, 570 పైన 19 మంది, 560 పైన 35 మంది, 550 పైన 53 మంది సాధించారని డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంతో పాటు జిల్లా, రాష్ట్రస్థాయిలో తనకంటూ ఒక ప్రత్యేకతను త్రివేణి కలిగి ఉందన్నారు. అనుభవం, అంకితభావం గల బోధనా సిబ్బంది ఉండటం వల్ల ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు త్రివేణి పాఠశాలల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు అబినందించారు.

## పది ఫలితాల్లో శ్రీవిద్య విద్యాలయం సంచలనం

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**




స్థానిక శ్రీవిద్య విద్యాలయం విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సంచలన విజయం సాధించారు. ఈ విద్యా సంవత్సరం మొత్తం 45 మందికి గాను 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించడమే కాక అత్యధికంగా 581 మార్కులతో అగ్రస్థానంలో ఎరగరాజు బిందు, ఎరగరాజు బిందు సహస్ర, చింతాల జోష్ణశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచారు. మోరంపూడి రేవతి తృతీయ స్థానంలో మహ్మద్ అబ్దుల్ మోహి నాలుగో స్థానంలో నిలాచారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ ఎంవీ చౌదరి, సీఈవో చైతన్యకృష్ణ, ప్రిన్సిపాల్ సుజిత్‌కుమార్‌లు అభినందించారు.

## మండలంలో భూభారతిపై అవగాహన కార్యక్రమం

**- పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**




లక్ష్మీదేవిపల్లి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం భూ భారతి కార్యక్రమంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు పాల్గొని రైతులకు వివరించారు. భూ భారతి ద్వారా జరిగే ప్రయోజనాల గురించి వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ భారతి వల్ల ఇన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు ఒక శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఆర్ డి ఓ మధు, లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ కె ఆర్ కే వీ ప్రసాద్, యం పి డి ఓ అంకుబాబు, వ్యవసాయ శాఖ అధికారులు ,స్థానిక సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

## పదిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

**అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ ప్రభాతవార్త :**




పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలు ఫలితాలకు ధీటుగా నిలిచారు.మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 48 మందికి 48 ఉత్తీర్ణులు అయి వందకు వంద శాతం సాధించారు.ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల విద్యార్థి పి.రూచిత 556 మార్కులు సాధించి మండలంలో ప్రధాన స్థానంలో నిలిచింది.బి నాగమణి 553 మార్కులుతో ద్వితీయ సాధించిదు.తృతీయ స్థానంలో యం.ఉమప్రసన్న 548 మార్కులతో మండలంలో మూడవ స్థానంలో నిలిచింది.ఒకే పాఠశాల నుండి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించడం విశేషం.యర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి షేక్ అజ్మ 504 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది.మండలంలో మొత్తం 6 పాఠశాలలు నుండి 303 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసి 12 మంది ఫెయిల్ అయి 96 శాతం ఉత్తీర్ణత సాధించారు.మండలంలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అదేవిధంగా పాఠశాల ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి వుండేటి ఆనంద్ కుమార్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో గురుకుల పాఠశాలలో ఉత్తమ ఫలితాల్లో అన్నపురెడ్డిపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల విద్యార్థి పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడంతో పాఠశాల ప్రిన్సిపాల్ బాలరాజు విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.








## జిల్లాస్థాయి కాంగ్రెస్ సమావేశం

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి కాంగ్రెస్ సమావేశం నిర్వహించబడింది. ఈ ముఖ్యమైన సమావేశం పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు, గ్రాస్‌రూట్ స్థాయిలో బలపర్చేందుకు ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో మండల, బ్లాక్ అధ్యక్షుల సమీక్ష, ధృవీకరణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సూచనల ప్రకారం ప్రస్తుత మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల జాబితాను సమీక్షించడం జరిగింది.

- కమిటీ నాయకత్వ వివరాల సేకరణ... మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల గుర్తింపు మరియు ఖరారు చేయడంపై పూర్తి వివరాలను సేకరించడం మరియు తుది రూపమివ్వడం ప్రతి నియోజకవర్గ స్థాయిలో చేపడుతామని అందరు కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది.

- జిల్లా స్థాయి ˇసంవిధాన్ బచావో సభ్త సిద్ధతలు... 2025 మే 3 నుండి మే 10 మధ్య నిర్వహించనున్న సంవిధాన్ బచావో సభ కోసం సిద్ధతలను చర్చించడం. ఈ సభ భారత రాజ్యాంగం విలువలను కాపాడడంపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించనుంది అని అందరి కార్యకర్తలకు తెలియజేయడం మరియు సభ విజయవంతం చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడంపై చర్చించడం జరిగింది.

- జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ప్రచారంపై సమీక్ష... ఈ ప్రచారంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలు, ముఖ్యంగా సంవిధాన్ బచావో పాదయాత్రను రాష్ట్ర స్థాయి సమన్వయకర్తలతో కలిసి సమీక్షించడం జరిగింది.సమావేశంలో, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై పార్టీ కార్యకర్తల ప్రతినిధుల అభిప్రాయాలు సేకరించాలని తీర్మానించబడింది. ఇది పార్టీ ఆంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉందని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

ఈ సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన జరగగా, టిపిసిసి నుండి జిల్లా అబ్జర్వర్లు గా విచ్చేసిన శ్రవణ్ కుమార్ రెడ్డి, ప్రమోద్, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మాజీ లీలిది బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల టిపిసిసి సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ హాజరవ్వడం జరిగింది.

## ప్రభుత్వ చీఫ్ సెక్రటరీని కలిసిన సింగరేణి సీఎండీ

**కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కె. రామకృష్ణారావును సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సంస్థ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. కె.రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించిన బాణాపురం ప్రభుత్వ పాఠశాల

**- క్రమశిక్షణ విద్యా బోధన ఈ పాఠశాల ప్రత్యేకత**

ముదిగొండ ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అడ్మిషన్ కు తల్లిదండ్రులు ఎంతగానో ఆలోచన చేస్తున్నారు. దానికి కారణం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధనలు సరిగా చెబుతారో లేదో అని తమ పిల్లల బంగారు భవిష్యత్తు ఏమవుతుందో అని భయంతో ప్రైవేట్ పాఠశాలలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలు బుధవారం రోజున విడుదల చేయటంతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ సత్తాను చాటుకున్నారు. ముదిగొండ మండలంలోని బాణాపురం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు 33 మంది హాజరు కాగా 33 మంది ఉత్తీర్ణత సాధించి 100 రిజల్ట్ ను సాధించగలిగారు. పాఠశాల ప్రత్యేకత ఏమిటంటే పదిమంది 500 పైగా మార్కులు సాధించారు. మొదటిగా శిల్పా శ్రీనివాస్ 559 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచాడు. రమ్యశ్రీ 545, సౌమిక 539, శ్రీనివాస్ 528, శ్యామ్ 527 ,దీక్షిత 527, అరవింద్ 524, వికాస్ 524, నాగచైతన్య 508, మణికంఠ 500, మార్కులు సాధించారు. 100 రిజల్ట్ రావడానికి ఎంతో శ్రమించిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ప్రేమ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పది ఫలితాల్లో శ్రీ గ్లోబల్ ప్రభంజనం

**- రెండు మండలాల్లో మొదటి ర్యాంకు సాధించిన గ్లోబల్ విద్యార్థి..**

**- సత్తా చాటిన ప్రవేట్ ,ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని... పలువురు అభినందనలు**

చింతకాని ప్రభాతవార్త:



చింతకాని. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలు శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచ ప్రభంజనం సృష్టించింది ఈ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు బోనాకల్, చింతకాని రెండు మండలాల్లో మొదటి స్థానంలో నిలిచారు గ్లోబల్ హై స్కూల్ చదువుకున్న 34 మంది విద్యార్థులలో ఎండి సోయల్ 569 /600,మార్కులు సంపాదించి రెండు మండలాలలో ప్రథమ స్థానములో గెలిచారు అంతేకాకుండా మండల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ప్రతి పాఠశాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు చింతకాని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన టి యమునా 552/ 600 కోదుమూరు పాఠశాలలో చదివిన ఏ .గగన్య 533/600 కస్తూర్బా గాంధీ పాఠశాల చదివిన ఏ .అక్షయ 529/600 ఏ .అనుష్క 529/600 ఇలా మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలో 400 నుండి 569 మార్కుల వరకు సంపాదించి ఉత్తమ ప్రతిభను కనపరిచారుసెంట్ తెరిసా పాఠశాలలో విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు పాఠశాల సిబ్బంది వీరిని సగర్వంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ కాంతకుమారి గ్లోబల్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ దివాకర్ రెడ్డి చావా అరుణ్ కుమార్ బోడపూడి కిరణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారినీ అభినందించారు

# రూ.500 బోనస్‌ను సద్వినియోగం చేసుకోండి: ఏడిఏ

మధిర ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పండించిన రైతులకు అందిస్తున్న రూ 500 బోనసును సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ ఎస్. విజయచంద్ర రైతులను కోరారు. బుధవారం ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల లో కొనుగోలు ప్రక్రియను రైతులు తీసుకువచ్చిన ధాన్యం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న రైతులతో మాట్లాడుతూ తేమశాతం 17 లోపు ఉండాలని, ఇతర నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందగలరని రైతులకు వివరించడం జరిగింది.గ్రేడ్ ఏ (సన్న రకం) రూ.2320/ సాధారణ(దొడ్డ రకం) రూ.2300/- సన్నారకానికి తెలంగాణ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో అమృత మడుపల్లి మధిర గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన జడ్జి

మధిర ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా ఆర్మూరు కోర్టు నుండి బదిలీపై వచ్చిన న్యాయమూర్తి దీప్తి వేముల బుధవారం విధుల్లో చేరారు. కోర్టుకు హాజరైన ఆమెకు వాట్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజెడ్ల పుల్లారావు తో పాటు సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, కట్ట పూర్ణ చంద్రరావు, దిరిశాల జగన్మోహన్ రావు లతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఘనంగా పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు

**- మండల ఉత్తీర్ణత శాతం 99.8**

**- సత్తా చాటిన ప్రభుత్వ, గురుకుల విద్యార్థులు**

అశ్వారావుపేట టౌన్/రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



బుధవారం విడుదల కాబడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో మొత్తం 651 మంది పరీక్షలు వ్రాయగా 650 మంది పాస్ అయ్యారని దీంతో మండల ఉత్తీర్ణత శాతం 99.8గా నమోదు కాబడింది.

## సత్తా చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థులు

స్థానిక మైనార్టీ బాలికల గురుకుల విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించి సత్తా చాటారు. 31 మందికి 31 మంది పాస్ కాగా షేక్ షబానా 566మార్కులతో ప్రథమం, ఎం సంజన 566 మార్కులతో ద్వితియ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు.

## హైస్కూల్‌లో 100శాతం ఉత్తీర్ణత:

మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి విజయధంకా మోగించారు. 97 మంది పరీక్షలు వ్రాయగా 97 మంది పాస్ అయి కొండపల్లి కీర్తిశ్రీ 574మార్కులతో ప్రథమ స్థానం, అలేఖ్య 570 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. 46 మందికి 500లకు పైగా మార్కులు వచ్చాయి.

## ప్రైవేట్ పాఠశాల ప్రభంజనం

అశ్వారావుపేటలో గల ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. మండల టాపర్‌గా 580 మార్కులో స్థానిక జవహార్ విద్యాలయం విద్యార్థి పి సాయి సంతోష్ నిలిచాడు. కాగా మండల ప్రథమం వచ్చిన సంతోష్‌ను ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, మైధిలి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా గౌతమి పబ్లిక్ స్కూల్‌లో నూరు శాతం ఫలితాలతో పాటు పాఠశాలలో 19 మందికి 500లకు పైగా మార్కులు సాదించి విజయధంకా మోగించారు.




# మండలంలో సత్తా చాటిన ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు

మధిర ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



బుధవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మధిర మండలం లోని మొత్తం 14 ప్రభుత్వ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 432 మంది విద్యార్థులకు గాను 402 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (93.35 ) సాధించినట్లు మండల విద్యా శాఖాధికారి వై.ప్రభాకర్ తెలిపారు . ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలలో యశ్వంత్ టీవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు యశ్వంత్ (577)సిహెచ్.సాయి గౌతమ్ (575) హర్షి తమడుపల్లి (559) కావ్య మాటూరు(549) మహాదేవపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థిసంధ్య రాణి 548 మార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు అన్ని కూడా 100 ఉత్తీర్ణతసాధించినట్లు ఎంఈఓ తెలిపారు. భరత్ విద్య సంస్థలకు చెంది నరాజశేఖర్ రెడ్డి,సత్య భార్గవ్ రెడ్డి (579) తీ .కౌండిన్య578 సంజన 570 మార్కులను సాధించడం జరిగిందని ఆయన తెలిపారుమండలం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అలాగే నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను యాజమాన్యాలను, ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు.

# ఆళ్లపాడు గ్రామానికి చెందిన పదవతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గ్రామస్తులు సన్మానం

బోనకల్, ప్రభాతవార్త:



మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన గవర్నమెంట్ మరియు వివిధ ప్రవేట్ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది వారి వివరాలు మరీదు ప్రణీత ఒ/ౖ వీరబాబు 554 మార్కులు సెంట్ ఫ్రాన్స్ హై స్కూల్ మధిర, మరీదు మోహన్ సాయి ఒ/ౖ రాము 545 న్యూ వేరా హై స్కూల్ ఖమ్మం ఎస్.కె నజిరిన ఒ/ౖ దాదాసాహెబ్ 482 కూరాకుల వెంకయ్య మెమోరియల్ హై స్కూల్ ఆళ్లపాడు వివిధ స్కూళ్లలో అత్యధిక మార్కులు సాధించి గ్రామానికి స్కూలుకి మంచి పేరు తీసుకువచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులను మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు, టిడిపి నాయకుడు మరీదు బరకయ్య మైనారిటీ సెల్ నాయకులు షేక్ నాగుల్ మీరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగుల సతీష్ మల్లాది లింగయ్య మంద కృష్ణ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొనిక భవిష్యత్తులో కూడా మంచిగా చదువుకొని గ్రామానికి మీరు చదువుకునే స్కూల్ కి కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని పిల్లల్ని అభినందించడం జరిగింది

# మీటింగులకు మాత్రమే టైం కి వస్తాం


**-గ్రామపంచాయతీలకు మాత్రం మా ఇష్టం వచ్చినట్లు మాత్రమే వెళ్తాం**
**-మండల స్థాయి అధికారులు ముందే కాలి మీద కాలేసుకుని కూర్చుంటున్న స్థాయికి ఎదిగిన కార్యదర్శిలు...!**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శిలు ప్రతి బుధ వారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగే మీటింగ్కు మాత్రమే టైం



కు వస్తారు తప్ప ... గ్రామపంచాయతీ లకు మాత్రం కార్యదర్శులు వారి ఇష్టం వచ్చిన టైం కి వస్తారంటూ మండలంలో ప్రతి గ్రామపంచాయతీ నుండి ఆరోపణలు వినబడుచున్నాయి. ఒకప్పటితో పోలిస్తేకార్యదర్శుల విధి నిర్వహణతో మండల స్థాయి అధికారులు వస్తున్నారు అంటే అడవుడి చేసి తమపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని గడగడలాడే వారు ప్రస్తుత అలాంటి పరిస్థితి కనుచూపుమేరా లో ఎక్కడ కనబడడం లేదు ప్రస్తుత పరిస్థితులు చూస్తే మండల స్థాయి అధికారులు ముందే కాలు మీద కాలేసుకుని మరి కూర్చుని మండల స్థాయి అధికారులను అగర్వ పరిచే స్థాయికి ఎదిగిన మహిళ కార్యదర్శుల ను. చూస్తున్నాము అంటే మండల స్థాయి అధికారులు అంటే లెక్క లేదా......... తెలియాలి అంటే చంద్రు గొండ. మండల పంచాయతీ కార్యదర్శుల కథ తెలుసుకోవాల్సిందే. చంద్రుగొండ మండలంలో మొత్తం 14 గ్రామపంచాయతీలు ఉండగా దాదాపు అన్ని గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు ఉన్నారు వీరు అందరూ ఉమ్మడి జిల్లాల నుండి విధులకు హాజరవుతుండడంతో విధులకు సమయానికి హాజరు కావడం లేదని




ఆరోపణలు వినబడుచున్నాయి ఒకరు ఇద్దరు తప్ప మిగిలిన వారందరూ 10 గంటలు అయినా పంచాయితీ. కార్యాలయానికి రాకపోవడంతో గ్రామాల్లో వివిధ పనుల కోసం కార్యదర్శుల కోసం కళ్ళు కాయలు కాసేలా కార్యాలయాలు ముందు ఎదురుచూస్తున్నామని పలువురు ప్రభాతవార్త దృష్టికి తీసుకొస్తున్నారు గత ప్రభుత్వంలో.... కార్యదర్శిలు ఉదయం 6 గంటలకే గ్రామ పంచాయితీ లో ఉండేలా . మండల స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేస్తే. కచ్చితంగా అమలుపరిచే విధంగా ఎట్లా వచ్చేదో తెలియదు కానీ . గ్రామాల్లోనే తమ సెల్ ఫోన్ లో ఉదయం 6 గంటలకే వచ్చి పారిశుద్ధ పనులను చేస్తున్న ఫోటోలు తీసి మండల ఆఫీషియల్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేసేవారు అలా కాదని ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యల్లో కొందరికి సోకాస్ నోటీసులు కూడా జారీ చేసిన సందర్భాలు ఉన్నాయి కానీ ఇప్పుడు మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో రాను రాను 6:00 కాస్త 10 గంటలకు అయినా కార్యదర్శులు రారు ఒకవేళ వచ్చిన ఏదో ఒక సాకుతో మధ్యాహ్నం వరకి ఉండి కార్యాలయానికి తాళాలు వేసి గ్రామస్తులకు కంటికి కనపడకుండా తమ వీళ్ళకి వెళ్ళుచున్నారు కార్యదర్శిల కోసం ఫోన్ చేస్తే కొందరు సమాధానమైన చెప్తారు. కానీ ఇంకా కొందరైతే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు ఆరోపణలపై ప్రభాతవార్త పరిశీలించి అందుకు గ్రామాల్లోనికి వెళ్లగా తుంగారం రేపల్లి వా డతిప్పనపల్లి గానుగపాడు ..గుర్రాయి గూడెం..తో పాటు మరికొన్ని గ్రామాలలో పరిశీలించిన ప్రభాతవార్తకి కార్యాలయాలు తాళాలు తీయని గ్రామపంచాయతీ దర్శనమిస్తున్నాయి ....గ్రామపంచాయతీలోకి అయితే టైయానికి రారు కానీ మండల స్థాయి లో జరిగే ప్రతి బుధవారం మీటింగ్ మాత్రం వస్తారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ మరియు గ్రామ అభివృద్ధి పనుల పై ఏదో ఒక నివేదిక అధికారులకు సమర్పిస్తారు విధి నిర్వహణలో కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్న కాపాడు కుంటూ వస్తున్న మండల స్థాయి అధికారులపై కాస్తంత అయిన గౌరవం ఉందా అంటే అది




కూడా లేదని చెప్పాలి అందుకు ఉదాహరణ. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మీటింగ్లో ఓ మహిళ కార్యదర్శిని ఏకంగా మండల స్థాయి అధికారులు ముందే కాలు మీద కాలు వేసుకొని అధికారులను ఆగౌరవ పరిచేలా ప్రభాతవార్త కంట పడింది. మండల స్థాయి అధికారి సైతం చూసి కూడా చూడనట్లు ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి క్రమశిక్షణ చర్యల లో కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు... ఇక ఈ కథ ఇలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు జాబితా ఎంపికలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ కార్యదర్శిల కు కండ్ల పండగల కనిపిస్తుంది గ్రామాల్లో అధికార పార్టీ నాయకులతో కుంభక్కై అనఅర్హులకు పేర్లను ఎంపిక చేసే ప్రక్రియలో అక్రమ వసూలు చేస్తున్న దానిలో కొందరు కార్యదర్శులకు మియా మియా లు అందుతున్నాయి అనే ఆరోపణలు మండలంలో బలంగా వినబడుచున్నాయి దీని పై కూడా దృష్టి పెట్టి . మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో అవుకతవుకలు జరగకుండా నిజమైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని పలువురు పేద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుచున్నారు.

# వార్త కథనానికి స్పందన

**-దుమ్ముగూడెం వద్ద హెడ్‌లాక్స్‌ను పరిశీలించిన అధికారులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**




దుమ్ముగూడెం గ్రామ సమీపంలో నావిగేషన్ కెనాల్‌పై బ్రిటిష్ హయాంలో నిర్మించిన హెడ్‌లాక్స్, అప్రోచ్ రోడ్డును నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ నెల 27న వార్త పత్రికలో "పొంచి ఉన్న ప్రమాదం" అనే శీర్షికన ప్రచురితం అయిన కథనానికి నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి హెడ్‌లాక్స్ వద్ద కృంగిన అప్రోచ్ రోడ్డును దుమ్ముగూడెం వద్ద గోదావరి బ్యాంకింగ్ కరకట్టను పరిశీలించారు. నీటిపారుదల శాఖ ఈఈ సయ్యద్‌సమీర్‌జానీ ఆదేశాలతో డీఈ మధుసూదన్‌రావు తన సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. హెడ్‌లాక్స్ వద్ద అప్రోచ్ రోడ్డు కృంగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం దుమ్ముగూడెం గోదావరి కరకట్టను పరిశీలించి కరకట్టకు ఉన్న స్లూయిస్‌ను, కరకట్టపై ఉన్న గుంతలను పరిశీలించారు. తక్షణమే మరమ్మత్తుల కోసం అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. వర్షాకాలంలో వరదలు వచ్చే సమయానికి ముందు కరకట్ట పటిష్టత హెడ్‌లాక్స్ వద్ద అప్రోచ్ రోడ్డు రిపేర్లు, స్లూయిస్ వద్ద మెట్ల నిర్మాణం తదితర పనులు జరిగేలా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈలు వెంకటేష్, హర్షనాగు, పీ.టీ.మస్తాన్‌వలీబేగ్, తదితరులు పాల్గొన్నారు.





# ఎస్‌ఎస్‌సి ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయ దుందుభి



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణలో బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని,విద్యార్థులు విజయ ఢంకా మ్రోగించారు. భద్రాచలం మండలంలో అత్యధిక మార్పులు సాధించి విజయబాహుటా ఎగురవేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు డైరెక్టర్స్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబు అభినందించారు. చింతం గీతిక 574/600, తిరువీధుల చంద్రిక 565/600, ఈర్ల రాజకుమార్ 552/603లు మార్కులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకుడు్ధ. బషీర్, లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం





**సారపాక మే1, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం బుధ వారం ప్రకటించిన పదవ తరగతి ఫలితా లలో మండలంలో తిరు గులేని ఆదిప త్యం ప్రదర్శించింది. 96 శాతం ఉత్తీర్ణత తో 600 మార్కులకు గాను భవ్య శ్రీ. 511 ,మోహన వర ప్రసాద్ 475,రాజదీప్ రెడ్డి.471 మార్కులను సాధించి స్కూల్ టాపర్స్ గా నిలిచారు .ఈ సందర్భం గా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ :బి ఎన్ ఆర్ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

# పీహెచ్‌సీలకు వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి

**-గర్భిణీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**
**-వీలైనంత గర్భిణీలకు సాధారణ డెలివరీలు అయ్యేలా చూడాలి**
**-పీహెచ్‌సీలకు వైద్యం కోసం ఎంతమంది రోగులు, గర్భిణీలు వస్తున్నారన్న రికార్డులు నాకు పంపించాలి**
**-గర్భిణీల అత్యవసర ప్రసవం సమయంలో పీహెచ్‌సీలలో వైద్యులు అందుబాటులో ఉండాలి**
**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులతో పాటు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల సంబంధిత మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం సాయంత్రం తన ఛాంబర్ లో మెడికల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిహెచ్ లలో పనిచేసే డాక్టర్లు స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు వచ్చే రోగులతో పాటు గర్భిణీ స్త్రీల విషయంలో



ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, డెలివరీ కి వచ్చిన ప్రతి గర్భిణీ స్త్రీలను ఏరియా ఆసుపత్రులకు పంపకూడదని, మెడికల్ ఆఫీసర్లు వచ్చే రోగులతో పాటు సిబ్బంది విధుల పట్ల కూడా ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని, డెలివరీ కి సంబంధించిన అన్ని విషయాలు మెడికల్ ఆఫీసర్ తో పాటు సంబంధిత స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్లకు ఏఎన్ఎం లకు తెలిసి ఉండాలని, ప్రతి కేసు రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి పీహెచ్సీలో ఈ రెండు నెలలలో డెలివరీ కేసులు ఎన్ని వచ్చాయి, ఎంతమంది గర్భిణీ స్త్రీలను ప్రైవేటు ఆసుపత్రులకు, ఏరియా ఆసుపత్రికి పంపించారు, పంపించడానికి కారణాల వివరాలు ప్రతిపాదనలు తయారుచేసి తనకు పంపించాలని, పిహెచ్సి లతోపాటు ఏరియా ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలే అయ్యేలా చూడాలని, రాత్రిపూట వచ్చే డెలివరీ కేసులు గాని అత్యవసర కేసులు వస్తే డాక్టర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండి వైద్య చికిత్సలు చేయాలని, పి హెచ్ సి ల లో సిబ్బంది కొరత ఉంటే ఎక్కువగా ఉన్న వారిని తక్కువ ఉన్నచోట సర్దుబాటు చేయాలని, అంబులెన్స్ విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పీహెచ్సీలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మందుల విషయంలో కూడా తగు జాగ్రత్తలు మెడికల్ ఆఫీసర్లు తీసుకోవాలని అన్నారు. ఏరియా ఆసుపత్రి ముందు ప్రైవేట్ అంబులెన్సులు ఉండకుండా చూడాలని, పీహెచ్సీలకు, ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులు బ్లడ్ శాంపిల్స్ తీసుకున్నప్పుడు సిబ్బంది ఎవరు వారి వద్ద డబ్బులు ఆశించకూడదని, రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. రాత్రిపూట పీహెచ్సీలలో మరియు ఏరియా ఆసుపత్రిలో పనిచేసే గైనకాలజిస్టులు డాక్టర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండి గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సౌకర్యాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయలక్ష్మి, ఎ డి ఎం హెచ్ ఓ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ మరియు గైనకాలజిస్టులు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ ఫలితాల్లో హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్రప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షాఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించి, అగ్రశ్రేణిలో నిలిచారని ఖిహార్వెస్ట్‌ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. టెన్త్ ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని ఎస్.కె.మాహిజూహ 569/600 మార్కులు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. జి. జ్యోత్స్న 565/600, 564/600, 561/600, 558/600, 557/600, కుమార్ 557/600 సాధించి ఉన్నత శ్రేణిలో నిలిచారన్నారు. తమ విద్యార్థినీ, విద్యార్థులు 59 మంది 500 మార్కులు పైగా సాధించారని వారు వివరించారు. సబ్జెక్టుల వారీగా తెలుగులో 15 మంది, హిందీలో 54 మంది, ఇంగ్లీషులో 49 మంది, గణితంలో 26 మంది, సైన్స్లో 29 మంది, సోషల్లో 29 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎ1 గ్రేడ్లు సాధించడం



జరిగిందన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఖిహార్వెస్ట్‌ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ గారు, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.




## మద్యం మత్తులో పట్టుబడితే మార్గదర్శకాలు..

- ప్రభుత్వ ఉద్యోగాలు, వీసాలు పాస్పోర్ట్ ఇబ్బందులు
- తొలి విడతగా కౌన్సిలింగ్లో ప్రమాణం
- కుటుంబ సభ్యుల సమక్షంలో వీడియో స్క్రీనింగ్
- నగర ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు అవగాహన



**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మద్యం మత్తులో పట్టుబడితే మార్గదర్శకాలను బుధవారం విడుదల చేశారు, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు నగరంలో చేపట్టిన వాహనాల తనిఖీ అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో అవగాహన కౌన్సిలింగ్ నిర్వహించారు, మైనర్ డ్రైవింగ్ తో పాటు మద్యం తాగి వాహనాల నడుపుతున్న వారి తల్లిదండ్రులను స్వయంగా పిలిపించి పలు సూచనలు చేశారు, పిల్లలు చేసిన తప్పులకు తల్లిదండ్రులు నష్టపోవద్దని ఈ సందర్భంగా వారిచేత తొలివిడతగా ప్రమాణం చేయించి కౌన్సిలింగ్ నిర్వహించారు, మద్యం తాగి వాహనం నడిపి ఏదైనా జరగడానికి జరిగితే ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఎలా బాధపడతారో తెలిపే విధంగా సిద్ధం చేసిన వీడియోలను స్క్రీన్లను నగర ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బాణాల శ్రీనివాసులు ప్రదర్శించారు, మొదటిసారి పట్టుబడితే కౌన్సిలింగ్ అనంతరం కోర్టులో సబ్మిట్ చేస్తున్నారు, తరచూ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టిఏ అధికారులకు నివేదికలు అందజేస్తున్నారు, ఒకవేళ డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసుల్లో పట్టుబడి శిక్ష ఖరారైన వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగాలు వీసాలు పాస్పోర్టు అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు, ఎవరైనా తాగి పట్టుపడితే ఫ్యామిలీ మెంబర్స్ ఉంది వాళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు తీసుకురావడానికి వారానికి రెండుసార్లు ఇలాంటి అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నారు, ఒక్కొక్కసారి రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ పెద్దలు మృతి చెందడం వల్ల పిల్లలు అనాధలుగా మారడం కుటుంబానికి వీధిపాఠ కావడం అంటే వీడియోలు చూపుతో తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ అనంతరం మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు, ఇలాంటి అనర్థాలకు గురికాకుండా ప్రజలను చైతన్య పరుస్తూ మద్యం ప్రమాదాలు న్యాయస్థానాల్లో హాజరు శిక్షలు జరిమానాలకు గురవకుండా చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సహకరించాలని ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు కోరారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు జిల్లెల్ల మాల మోహన్ బాబు, ఆర్ ఐ, కొప్పుల సాంబశివరావు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో తోడ్పాటు అందించారు..

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు



**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

సుదీర్ఘకాలం వివిధ విభాగాల్లో విధి నిర్వహణలో తోడ్పాటు అందించారని జిల్లా పోలీసు కమీషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు వీడ్కోలు వెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలు నెలలైనా సేవలతో పాటు అధికారుల మన్ననల పొందాలరని కొనియాడారు, బావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా వారందరినీ కమీషనర్ శాలవులతో పూలమాలతో సన్మానించి సత్కరించారు, ఉద్యోగ విరమణ పొందినవారిలో పిసి ఆర్, ఎస్ఐ , ఎం దానయ్య, ఖమ్మం త్రీ టౌన్ ఏఎస్ఐ, కే నాగరాజు, సిపి కార్యాలయ ఎల్జీఎస్, జై కాంచన దేవి ఉన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఏ నరేష్ కుమార్, ఈ ప్రసాదరావు, ఆర్ఐ కామరాజు పోలీస్ అసోసియేషన్ ఇంచార్జ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో న్యూ విజన్ రికార్డు

- న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జీకే ప్రసాద్



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

పదవ తరగతి వార్షిక ఫలితాలలో నగరంలోని న్యూ విజన్ పాఠశాల విద్యార్థి ఆర్.భవ్య 589 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జీకే ప్రసాద్ తెలిపారు. 494 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరుకాగా వారిలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 184 మంది ఉన్నారని తెలిపారు. 500 నుండి 449 మధ్య 215 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన వారంతా 400కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను ప్రసాద్ అభినందించారు. కృషి చేసిన అధ్యాపకులను సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల విజయకేతనం

- డెరెక్టర్ కొండా శ్రీధర్‌రావు హర్షం




**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్30, ప్రభాతవార్త:**

శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు యస్.యస్.సి.ఫలితాలలో అత్యద్భుత ప్రతిభను కనబరిచి 578 అత్యధిక మార్కులతో పాటు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారని స్కూల్ డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు హర్షం వ్యక్తం చేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ కాలనీ విద్యార్థులు యండి.సుమయ ఫిర్దౌస్, 578/600, డి.రుష్విణి, 577/600, బి.ప్రతిభ, 575/600, కె.గాయత్రి తన్విష, 574/600, యస్‌కె.అష్రఫ్, 573/600, డి.శ్రీవల్లి, 573/600, సిహెచ్.హాసిని, 572/600, కె.ప్రణవ్, 571/600లు సాధించారు. 550పైగా 15, 540పైగా 28, 520పైగా 40, 500పైగా 57లతో పాటు అత్యుత్తమ ఉత్తీర్ణత మార్కులను పాఠశాల డెరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, ౭డెరెక్టర్ కొండా కృష్ణవేణి అభినందించారు.

## టెన్త్ ఫలితాలలో న్యూఇరా విజయదుందుభి



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

తెలంగాణ టెన్త్ ఫలితాలలో ఖమ్మం న్యూఇరా పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. తిరుగులేని విజయాన్ని మరోసారి తిరగరాశారు. ఈ సంవత్సరం మొత్తం 165 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా అందులో రాష్ట్ర స్థాయిలో డి. రుచిత 588, ఎం. వినిత్ 580, బి. హరిక 563, శ్రీవిద్య 562 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించటమే కాకుండా 52 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించటం గర్వకారణం. పరీక్ష వ్రాసిన ప్రతి ముగ్గురు విద్యార్థులలో ఒకరికి 500 కు పైగా మార్కులు రావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ ఐ. వి. రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ఇన్‌టైంలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్30 :**


అన్ని మండలాల్లోని రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా మెరుగైన సేవలు అందించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక నియోజకవర్గంలోని వ్యవసాయశాఖ అధికారులతో ప్రత్యేకసమావేశం నిర్వహించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం రైతులకు అందించిన కార్యక్రమాలు రైతుభరోసా, రుణమాఫీ, రైతుభీమా, సన్నవడ్లకు రూ.500 బోనస్ వంటి అంశాలపై రైతులను చైతన్య పరచాలన్నారు. రైతులపట్ల వ్యవసాయశాఖ అధికారులకు మంచి సంబంధాలు ఉండాలని ఏకష్టం వచ్చినా అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీఏ తాతారావు, పీఏసీఎస్ ఛైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి, అన్నిమండలాల వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి బ్లాస్టింగ్‌లతో ఇండ్లు దెబ్బతింటున్నాయి

**- మా గ్రామాల్లో ప్రజలు దుమ్మూధూళితో అనారోగ్యం పాలవుతున్నారు**

**- పనపాక ఎమ్మెల్యే పాయంకు రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్30 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో జరిగే బ్లాస్టింగ్‌ల వలన తమ గ్రామాల్లో ఇండ్లు పూర్తిగా దెబ్బ తింటున్నాయని, ఇప్పటికే బ్లాస్టింగ్ వలన వచ్చే దుమ్మూధూళితో అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారని, మంచినీరు కూడా కాలుష్యమవుతుందని, ప్రతిరోజు ఏదోఒక సమస్యతో ప్రజలు ఆస్పత్రి పాలవుతున్నారని, తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజు సింగరేణి బ్లాస్టింగ్‌ల వలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, మణుగూరుఓసీ విస్తరణ కోసం భూములు ఇచ్చే రైతుల ఇండ్లు కూడా ఉన్నాయని, తమ గ్రామాలకు దగ్గరగా బ్లాస్టింగ్ జరుగుతుందని, సింగరేణి ఎఫెక్ట్ వలన ఎంతో ఇబ్బంది పడుతున్నామని, తమ గ్రామాలను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అన్నిరకాలుగా ఆదుకోవాలని వారు ఎమ్మెల్యే పాయంను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వినతిపత్రం అందజేసిన ఉపాధిహామీ ఉద్యోగులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:**

అశ్వాపురం మండలం లో పనిచేస్తున్న ఉపాధిహామీ ఉద్యోగులు తమకు మూడు నెలలు గా వేతనాలు రావడం లేదని టెక్నికల్ అసిస్టెంట్ ల సంఘం ఉపాధ్యక్షులు తోలెం కాంతారావు అధ్యక్షతన అశ్వాపురం ఎంపీడీవో వరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధిహామీ ఉద్యోగులు మాట్లాడుతూ గత సంవత్సరం కాలం నుండి మాకు వేతనాలు మూడు, నాలుగు నెలలు ఆలస్యంగా వస్తున్నాయని అందువల్ల మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.మాకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడం కోసం మా పై అధికారుల ఆదేశాల మేరకు సెలవు దినాలలో కూడా పనిచేస్తున్నామని తెలిపారు. మాకు నెలనెలా జీతాలు రానియెడల మేము ఉద్యోగాలు చేసి పరిస్థితులలో లేము అని ఇదే విధంగా కొనసాగితే సమ్మె నోటిస్ ఇవ్వడానికి కూడా వెనకాడబోమని తెలియజేశారు. సంవత్సర కాలం నుండి అడ్మిన్ బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని అట్టి బిల్లులు విడుదల చేయాలని పలుమార్లు రాష్టస్థాయి ఉన్నతాధికారులకు కలిసి విన్నవించుకున్న ఇప్పటివరకు వేతనాలు విడుదల కాలేదని, గడచిన సంవత్సరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధి హామీ



ఉద్యోగులకు పే స్కేల్ ఇస్తామని తెలిపిన ఇప్పటివరకు అట్టి విషయం కార్యరూపం దాల్చలేదని మా చిరకాల కోరిక అయిన పే స్కేల్ ను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సీతారామయ్య, జేఈ విజయలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప రాణి, కంప్యూటర్ ఆపరేటర్లు నరసింహారావు, రాంబాబు, పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలి

**- మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి**

**- అఖిల పక్ష ఆదివాసీ సంఘాల జేఏసీ కన్వీనర్ చందా లింగయ్య దొర. ర్త్రాష నాయకులు వట్టం నారాయణ దొర**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్30 :**



ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసిల ప్రాణాలను తీస్తుందని తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలపివేసి మావోస్టులతో శాంతి చర్చలు జరపాలని అఖిలపక్ష ఆదివాసీ సంఘాల జేఏసీ కన్వీనర్ చందా లింగయ్య దొర, రాష్ట్ర నాయకులు వట్టం నారాయణ దొర అన్నారు. బుధవారం మణుగూరు పట్టణంలోని మౌనికరెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ-ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లోని కర్రెగుట్ట అడవుల్లో ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకకులైన ఆదివాసీలను చంపడం దారుణమని అన్నారు. సుమారు 30 వేల మంది సైనికులు 6 గ్రూప్‌లుగా ఏర్పడి వాజేడు, వెంకటాపురం తదితర ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్‌ల సహాయంతో అడవులను జల్లెడపడుతూ అమాయకులైన ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం బీభత్సం సృష్టిస్తుందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి, అమిత్‌షాలు ఆదివాసీల ప్రాణాలు బలితీసుకుంటున్నారని అన్నారు. అడవుల్లో సైనికుల నిర్భంధాల నడుమ ఆదివాసీ గిరిజనులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని జీవిస్తున్నారని, కనీసం వారికి త్రాగడానికి నీరులేదని, నిత్యవసరాలకు సంతకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ఆదివాసీల హక్కులను కాలరాయవద్దన్నారు. కర్రెగుట్టలో జరుగుతున్న నరమేధం ముమ్మాటికి మానవ హక్కుల ఉల్లంఘనే అన్నారు. అక్కడ నుంచి వెంటనే పోలీస్‌ల క్యాంప్ ఎత్తివేసి ఆదివాసీల అభివృద్ధి కోసం మావోలతో శాంతి చర్చలు జరపాలన్నారు. ప్రజా ఉద్యమం ద్వారా బీజేపీ పాశవిక చర్యలు ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అఖలపక్ష ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు పాయం సత్యనారాయణ, వజ్జా జ్యోతిబసు, ఇర్పా రవికుమార్, జి.రామకృష్ణ, పూనెం రమేష్, సైదులు, జి.ముత్తయ్యా, జి.నాగేశ్వరరావు, బి.కృష్ణ, బి.సుమేష్, ఆర్.మధుసుదన్‌రెడ్డి, కొమరం రాంమూర్తి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల కోసం దళారులను నమ్మి మోసపోకండి

**- ఎంపీడీవో సునీల్ కుమార్**



**పినపాక ప్రభాతవార్త ఏప్రిల్ 30:**

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది విషయంలో దళారులు నమ్మి మోసపోవద్దని ఎంపీడీవో సునీల్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం లబ్దిదారుల ఎంపిక జరుగుతున్న నేపథ్యంలో లబ్దిదారులు మంజూరు కొరకు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఎవరైనా దళారులు పథకాల మంజూరు కోసమై డబ్బులు అడిగినట్లైతే ఎంపీడీవో కార్యాలయంలో పిర్యాదు చేయాలని తెలియజేశారు. నిజమైన అర్హులకే ప్రభుత్వ పథకాలు దక్కుతాయని అయన తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా కళ్యాణ్‌బాబు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్30 :**



మణుగూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా పొడుతూరి కళ్యాణ్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయం ముందు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పొడుతూరి కళ్యాణ్‌బాబు, ఉపాధ్యక్షులుగా బొమ్మల వెంకన్నలు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి ఇసంపల్లి కృష్ణమాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, చిట్యాల రజిత మాదిగ, ఉసికెల కొండయ్య మాదిగ, చెక్క రమేష్ మాదిగ, పొడుతూరి రాము మాదిగ, అర్రా కనకయ్య మాదిగ, కొంకట రాయలింగం మాదిగ, మార్త బాబూరావు మాదిగ, మందా కృష్ణమాదిగ, కాజీపేట కృష్ణమాదిగ, నాగరాజు మాదిగ, పొడుతూరి హరిబాబు మాదిగ, రవి మాదిగ, రాములు మాదిగ, స్వరూప, వీరమ్మ, రమాదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయంను కలిసిన తహశీల్దార్ ఇమ్మానియేల్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 :**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు తహశీల్దార్ ఎం.ఇమ్మానియేల్ బుధవారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల మణుగూరు తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇమ్మానియేల్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసినట్లు తెలిపారు.



# మే డే వాల్ పోస్టర్ ఆవిష్కరణ : టియుసిఐ

**- పని గంటల పెంపుదలను తిప్పికొడదాం**

**గుండాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**




ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) ఆధ్వర్యంలో 139 వ మేడే పోస్టర్లను మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ పార్టీ కార్యాలయం లో పోస్టర్లును బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్డింగ్ ఆటో అండ్ మోటర్ మెకానిక్ వర్కర్స్(టి యు సి ఐ) మండల నాయకులు మొక్క నరీ అధ్యక్షత వహించారు. మండల కమిటీ కార్యదర్శి గడ్డం రమేష్ మాట్లాడుతూ 1886 మే ఒకటి పాలక వర్గాల ధమాకాండలో చికాగో (అమెరికా) కార్మికవర్గం రక్తం చిందించి ఉరికంబాలను సైతం లెక్కచేయక సాధించిన పోరాట ఫలితమే 8 గంటల పనిని ప్రపంచం ఆమోదించాల్సి వచ్చిందన్నారు. 139 సంవత్సరాల క్రితం ఇంతగా శాస్త్ర సంకేతిక పరిజ్ఞానం రవాణా అభివృద్ధి చెందని కాలం అన్నారు. మన దేశంలో ఆనాడు మనిషి సగటు అయుర్దాయం 40 సంవత్సరాలు నేడు 70 సంవత్సరాలు మానవ జాతినే నాశనం చేసిన కలర మాసుచీ. క్షయ. గత్తరలాంటి వ్యాధులను తరిమివేసిన వైద్య విజ్ఞానం అభివృద్ధి చెందిందన్నారు. ఒక్కనాడు కరువుతో అల్లాడి లక్షలాది మంది తిండి లేక అమానుషంగా మరణించిన సంఘటనలు ఉన్నాయన్నారు. కనీసం మంచినీరు కూడా అందించని దురావస్థ నుండి తాగు నీరందించడంతో వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులతో ప్రపంచానికే తిండి గింజలు అందించే శక్తి వచ్చింది అన్నారు. దీంతో కరువు, కాటకాల నుండి ప్రజానికం బయట పడ్డారు. కానీ పాలకుల చర్యల ఫలితంగా తిండి లేక అలమటించే స్థితి అవడం సిగ్గుచేటు. నేడు యాంత్రీకరణతో శ్రామికుడు 8. గంటల పనిని 4. గంటలకు కుదించిన సరిపోతుంది అన్నారు. పెట్టుబడిదారులు నేడు కార్మిక రక్తాన్ని మరింతగా పీల్చిపిప్పి చేసి సంపద దోచుకోవడానికి 12 గంటల పని పెంపుదల ముందుకు తీసుకొస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి వారానికి 70 గంటల పనిచేయాలని ఆదివారం కూడా పనిచేయాలని ఎల్ టీ చైర్మన్ సుబ్రహ్మణ్యం వారానికి 90 గంటలు పని చేసి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని చిలుక పలుకులు వల్లిస్తున్నారు దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ లో పని గంటల పెంపును ప్రతిపాదించారని దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్లు అధిక పనిగంటలతో శ్రమజీవుల రక్తాన్ని పీల్చిపిప్పి చేసే లక్ష్యం తప్ప మరొకటి కాదు 8 గం ల పనితోనే పారిశ్రామిక వేతనాలు గణనీయంగా అభివృద్ధి అయ్యారన్నారు. ప్రపంచంలోనే అదాని, అంబానీలు అత్యంత సంపదగల వారిగా నిలిచారన్నారు. 12 గంటల పనితో ఎంతో అభివృద్ధి కావాలనుకున్నారు? ఇప్పటికే 70 శాతం దేశ సంపద కేవలం ఐదు శాతం గల ధనికుల చేతుల్లో ఉందని 30 శాతం సంపద 95 శాతం గల ప్రజల చేతుల్లో ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయని ఈ స్థితిలో పని గంటల పెంపును మే డే స్ఫూర్తితో తిప్పి కొట్టాలని కార్మికులకు పిలుపుని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాచర్ల కోటేష్, మహేష్, తరుణ్, కార్తీక్, ఎస్.కె యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో ప్రభుత్వ విద్యార్ధుల హవా..

**- 721 మందికి 623 మంది ఉత్తీర్ణత..**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ఇల్లందులో ప్రభుత్వ విద్యార్థుల హవా కొనసాగింది. మండలంలోని జడ్పిహెచ్ఎస్ 21 పిట్ లో 12 మంది విద్యార్థులకు గాను 10 మంది, జడ్పిహెచ్ఎస్ కొమరారం లో 28 మంది విద్యార్థులకు గాను 25 మంది, జడ్పిహెచ్ఎస్ చల్లసముద్రంలో 46 మంది విద్యార్థులకు గాను 46 మంది ఉత్తీర్ణులయ్యారు. జడ్పిహెచ్ఎస్ (బాలికలు) ఇల్లందు లో 45 మంది విద్యార్థులకు గాను 38 మంది, జడ్పిహెచ్ఎస్ సుభాష్ నగర్ లో 47 మంది విద్యార్థులకు గాను 36 మంది, జెబిఎస్ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు గాను 33 మంది, మెయిన్ రోడ్ హై స్కూల్ లో 20 మంది విద్యార్థులకు గాను 16 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్, చెన్నంగులగడ్డ లో 48 మంది విద్యార్థులకు గాను 47 మంది, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్ బొజ్జాయిగూడెంలో 47 మంది విద్యార్థులకు గాను 36 మంది, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్ రొంపెడులో 84 మంది విద్యార్థులు గాను 84 మంది, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ గర్ల్స్ హైస్కూల్ (ఓల్డ్) ఇల్లందులో 46 మంది విద్యార్థులకు గాను 30 మంది, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) ఇల్లందులో 71 మంది విద్యార్థులకు గాను 67 మంది, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల (బాలురు) లో 34 మంది విద్యార్థులకు గాను 30 మంది, సింగరేణి కాలరీస్ హైస్కూల్ ఇల్లందులో 70 మంది విద్యార్థులకు గాను 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 721 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 623 మంద విద్యార్థులు 86.4 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## 10 ఫలితాలలో మాంటిస్సోరి విజయ దుందుభి

**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. పరీక్షల్లో 124 మంది విద్యార్థులు హాజరుకాగా 120 మంది ఉత్తీర్ణులయ్యారు. పెంటి హృషిత 574/600, మిట్ట లియోన 572/600 మార్కులతో పాటు 19 మందికి ఏ ప్లస్, 19 మంది 550, 60 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్, అకాడమిక్ డైరెక్టర్, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.





## 10 ఫలితాలలో మార్గదర్శని విద్యార్ధుల ప్రతిభ

**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలలో పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ హై స్కూల్స్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 95 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏ. లక్ష్మి చంద్ర 570/600, ఇంక్రా జునైరా 560/600 మార్కులతో పాటు 34 మంది విద్యార్థులకు 500లకు పైగా మార్కులు సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ లు అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.








**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## సెక్యూరిటీ చెక్ పోస్ట్ ప్రారంభించిన జిఎం

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె ఓసి ఖమ్మం రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ చెక్ పోస్ట్ ను బుధవారం ఏరియా జియం వీసం. కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ కోయగూడెం నుండి ఇల్లందు సిహెచ్పికి బొగ్గు రవాణా చేసే టిప్పర్లు, బాడి లారీలను తనిఖీ చేయడంలో బాగంగా సెక్యూరిటీ సిబ్బంది అనుగుణంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి నుంచి కోయగూడెం నుండి వచ్చే బొగ్గు లారీలు తప్పనిసరిగా ఈ చెక్ పోస్ట్ నందు ఇన్, అవుట్ ఎంట్రీ చేసుకోవాలని, లేనియెడల అట్టి బండిని సిహెచ్పి నందు అన్లోడ్ చేయడం ఉండదని, కోయగూడెంలో లోడు ఇవ్వబడదని పేర్కొన్నారు. బొగ్గు లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఈ చెక్ పోస్ట్ లో ఎంట్రీ చేయించుకోవాలని, లేనియెడల తగు చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, జెకె ఓసి పిఒ కృష్ణ మోహన్, ఏరియా సెక్యూరిటీ అధికారి వి. అంజిరెడ్డి, నాణ్యత అధికారి రామదాస్, జూనియర్ ఇన్స్పెక్టర్ సంక, గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి ఎల్. వీరన్న, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

**- అశ్వాపురం మండలంలో 85 ఉత్తీర్ణత**


**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:**

అశ్వాపురం మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 230 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 195 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పదవతరగతి పరీక్ష ఫలితాలలో అశ్వాపురం మండలం లో 85 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అశ్వాపురం ఎంఈఓ వీరస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ఉన్న ఆరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లెలమడుగు స్కూల్ లో 33 మంది విద్యార్థులకు గాను 33 మంది విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించారని, నెల్లిపాక బంజర స్కూల్ లో 9 మంది విద్యార్థులకు గాను 8 మంది విద్యార్థులు 89 ఉత్తీర్ణత సాధించారాని, సీతారాంపురం స్కూల్లో 23 మంది విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థులు 87 ఉత్తీర్ణత సాధించారని, మిట్టగూడెం స్కూల్లో 22 మంది విద్యార్థులకు గాను 18 మంది విద్యార్థులు 82 ఉత్తీర్ణత సాధించారని, అశ్వాపురం స్కూల్లో 86 మంది విద్యార్థులకు గాను 70 మంది విద్యార్థులు 81 ఉత్తీర్ణత సాధించారని, గొందిగూడెం స్కూల్లో 57 మంది విద్యార్థులకు 46 మంది విద్యార్థులు 81 ఉత్తీర్ణత సాధించారని అశ్వాపురం మండల టాపర్ గా అశ్వాపురం హైస్కూల్ కు చెందిన విశాల్ 556 మార్కులు సాధించారని తెలిపారు.

## నీటిని ఒడిసి పడితేనే రాబోయే తరాలకు మనుగడ

**- ఇందిరమ్మ చెరువు బాటలో ఎమ్మెల్యే జారె**

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



నేడు మనం నీటిని ఒడిసి పడితేనే రాబోయే తరాలకు మనుగడ సాధ్యమౌతాదని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారె మండలంలో ముమ్మరంగా పర్యటించారు. ఈక్రమంలో మండలంలోని అచ్యుతాపురం, మద్దికొండ, మొద్దులమడ, నందిపాడు, కోయరంగాపురం, నారాయణపురం, అనంతారం గ్రామాలకు అనుసంధానంగా ఉన్న చెరువులు, పంట కాలువలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలను, నీటి నిల్వల సామర్థ్యాలను పెంచే దిశగా, వర్షపు నీటిని నిల్వచేసి రైతులకు మేలు కలిగించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. నేడు మనం నీటిని ఒడిసి పడితేనే భావితరాలకు ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. భూగర్భజలాలు అడుగంటకుండా చూసే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుండి విద్యుత్ భద్రత వారోత్సవాలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



మే 1వ తేదీ నుండి 7వ తేదీ వరకూ వారం రోజుల పాటు విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక విద్యుత్ శాఖ ఎడి కార్యాలయంలో భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎడి వెంకటరత్నం ఆవిష్కరించారు. విద్యుత్ ప్రమాదాల నుండి తప్పించుకునేందుకు, విద్యుత్ ఆదా తదితర అంశాలపై, విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎంపిడిఓకు ఇజిఎస్ ఉద్యోగుల వినతి

దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి యొక్క సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు, వేతనాల సమస్యలపై వివరిస్తూ ఎంపిడిఓ రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఇ స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షులు, జెసిసి కోశాధికారి జిడిఆర్ పట్నాయిక్, టిఎలు లక్ష్మయ్య, బాలస్వామి, సిఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకలో తుమ్మల

దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



విజయవాడలో బుధవారం జరిగిన మాజీ మంత్రి, మైలవరం మాజీ శాసనసభ్యులు దేవినేని ఉమ కుమారుడి వివాహ మహోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ మేరకు విజయవాడలో దేవినేని కుమారుడి వివాహ వేడుకను సుప్రీంకోర్టు మాజీ సిజె జస్టిస్ ఎన్‌వి రమణతో తిలకించి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రోటోకాల్ పాటించిన అధికారులను సస్పెండ్ చేయాలి

**- ఆదివాసీ సంఘాల డిమాండ్**

దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



మండలంలోని పూసుగూడెం/కట్కూరు పర్యటనలో ప్రోటోకాల్ పాటించిన అధికారులను సస్పెండ్ చేయాలని ఆదివాసీ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం దమ్మపేటలో జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ సంఘ నాయకులు మాట్లాడుతూ తుమ్మలతో మండలంలో జరిగిన పర్యటనలో ఎమ్మెల్యే జారెకు తీవ్ర అవమానం జరిగిందన్నారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉన్నాడు అనుకున్నారా.. లేరనుకున్నారా అంటూ ఘాటుగా మాట్లాడినప్పటికి అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయిందన్నారు. మంత్రి తుమ్మలను అయినా పిలిచారా లేకుండా వారంతట వారే వచ్చారా అంటూ కొందరు చెవులు కొరుక్కుంటున్నారని అన్నారు. కొండరెడ్ల గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గవర్నర్ తమిళిసై కొంతవరకూ అభివృద్ధి చేసినప్పటికి ప్రధాన రహదారి చాలా దూరం ఉండటం వల్ల అభివృద్ధికి నోచుకోలేక పోయందన్నారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేసి తీరాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినప్పటికి స్థానిక సహచరుడికి తెలియకుండా ఒక ప్రోగ్రాం బదులు వేరు ప్రోగ్రాములు కావాలనే తప్పుదోవ పట్టించడంపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కనీస మర్యాద కూడా ఇవ్వని స్థానిక ఎమ్మెల్యేకి ఇంతటి ఘాతుకానికి పాల్పడుతుంది ఎందుకని, ఎవరి స్వలాభం కోసం అని ఆదివాసీలు ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాకులు కారం శ్రీరాములు, వాస వెంకటేశ్వరావు, సోయం రామ్మూర్తి, కారం బొజ్జి, వాసం పోలయ్య, తాళ్ళ దుర్గయ్య, సున్నం నాగేంద్రరావు, వాడె వీరాస్వామి, వీరభద్రం, బందారు సూర్యనారాయణ, కట్టం స్వామి, బాబూరావు, ముత్యాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లి ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా దాసరి రాంబాబు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మండలంలోని ఊట్లపల్లి ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా దాసరి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఈ నూతన కమిటీలో సభ్యులుగా గోళ్ళ నవీన్ కుమార్, జెట్టి శ్రీనివాసరావు, ఈడువుగంటి ప్రసాద , సోయం కిషోర్, ఊకే రాంబాబు, మడకం పవన్, కొర్రి వెంకటేశ్వరావు, పూసం వినోద్, తెల్లం హరిలను ఎన్నుకున్నారు.

# అశ్వారావుపేట వార్త

## పది ఫలితాలలో ప్రభుత్వ విద్యార్థుల హవా

**- మండల టాపర్‌గా గండుగులపల్లి విద్యార్థి**

దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



బుధవారం విడుదల కాబడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. మండలంలోని గండుగులపల్లి పాఠశాలలో చదువుతున్న వద్యార్థి మండల టాపర్‌గా నిలిచాడు. ఈ మేరకు ఎంఇఓ కీసరి లక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో 420 మంది బాలురు, 326 మంది బాలికలు టెన్త్ పరీక్షలు వ్రాయగా మొత్తం 766 మందికి గాను 744 మంది ఉత్తీర్ణత సాధించి 99.7శాతం సాధించినట్లు తెలిపారు. మండలంలో ఇంగ్లీష్‌మీడియంలో అంకంపాలెం గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని వాడె మౌనిక 575 మార్కులతో మండల ప్రథమస్థానం, సోయం స్రవంతి 569 మార్కులతో ద్వితియ స్థానం, దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం నుండి కె చరణ్561 మార్కులు, ఎసికె నాసియా 566 మార్కులతో ప్రథమ స్థానం, గండుగులపల్లి పాఠశాలలో తెలుగుమీడియంలో సంతోష్ 564మార్కులతో ప్రథమం, కూరం శివశ్రీ 563 మార్కులతో ద్వితియ స్థానంలో మార్కులు సాధించారు. ఇదిలా ఉండగా అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ త్వరలో జరుగుతాయని ఎంఇఓ తెలిపారు.

## మే 5 నుండి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:




మెరుగైన సాగుపద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మే 5 నుండి జూన్ 13 వరకూ వ్యయసాయ కళాశాల పరిధిలో ఆరు వారాల పాటు శాస్త్రవేత్తలు 8 బృందాలుగా ఏర్పడి అశ్వారావుపేట, దమ్మపేట, సత్తుపల్లి, వేంసూరు, ములకలపల్లి మండలాల్లోని 48 గ్రామాల్లో వ్యవసాయ, అనుబంధ అధికారుల సమన్వయంతో రైతు సోదరులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయనాలను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, ఖరీఫ్‌లో రైతులు ఉపయోగించే విత్తనాలు కొన్నప్పుడు రశీదును భద్రపరచుకోవడం, సాగునీటి ఆదా, ప్రత్యామ్నాయ పంట వివరాలు, చెట్ల పెంపకంపై సూచనలు చేయనున్నారు. ప్రస్తుత రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధికమించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ముఖ్యంగా రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలను తీసుకురావడం ద్వారా రైతుల సాంకేతిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావించి ప్రభుత్వం ఈ వినూత్న పద్ధతిలో కార్యక్రమాన్ని చేపట్టనుందని వీటిని విజయవంతం చేయాలని కళాశాల డీన్ హేమంత్ కుమార్ కోరారు.

# రైతులకు పారదర్శకంగా ప్రభుత్వ పాలన అందించడం కోసమే భూ భారతి

- అవసరమైతే రైతులకు ఉచితంగా న్యాయ సలహాలు అందించేందుకు సిద్ధం
- కేసీఆర్‌లా అర్ధరాత్రి ధరణి ను తీసుకురాలే..
- ఎమ్మెల్యే రాగమయి వెల్లడి



తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

రైతులకు పారదర్శకంగా ప్రభుత్వ పాలన అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెల్లడించారు. బుధవారం స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్ అధ్యక్షతన జరిగిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ కేసీఆర్ లాగా బంగారు తెలంగాణ చేస్తామని చెప్పి, రాత్రికి రాత్రే రైతాంగాన్ని మోసం చేయడం కోసం ధరణిను తీసుకువచ్చి రెవెన్యూ వ్యవస్థను రద్దు చేశారని, భూ భారతి చట్టం అమలుచేయడానికి ప్రభుత్వానికి పదిహేను నెలలు పట్టిందని, ఈ చట్టం రాత్రికి రాత్రే కేసీఆర్‌లాగా తీసుకువచ్చింది కాదని ధ్వజమెత్తారు. జూన్ 2 తరువాత భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని గుర్తు చేశారు. భూ భారతిలో తహశీల్దార్ నుండి కలెక్టర్ వరకు భూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపే అవకాశం ఉందని, గతంలో లాగా కలెక్టర్‌కు, ప్రభుత్వానికి మధ్య సమస్యలు నలిగి కోర్టులలూగా పెరిగాయని గుర్తు చేశారు. అవసరమైతే రైతుకు ఉచితంగా న్యాయ సలహాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తక్కువ సమయంలో రైతులకు న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి నోచుకుంటాయని గుర్తు చేశారు. అధికారులు కూడా తప్పులు చేయవద్దని, తప్పులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో శిక్షలు కూడా ఉంటాయని గుర్తు చేస్తూ ఈ చట్టం రూపకల్పన కోసం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పొంగులేటి, తుమ్మలలు కృషి అమోఘం అని ఎమ్మెల్యే కొనియాడారు. మిల్లర్ల విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, మిల్లర్లపై ఎప్పటికప్పుడు చర్చించడం జరుగుతుందని గుర్తు చేశారు.

**పది సంవత్సరాల నుండి హక్కులున్న పట్టా రావడం లేదు...**

**రైతు మురళీకృష్ణ ఆవేదన...**

గోపాలపేట రెవెన్యూ పరిధిలో తాను భూములు కొనుగోలు చేయగా సాంకేతిక కారణాలు చూపడంతో తనకు పట్టా రాలేదని, బీఆర్ఎస్ ధరణి తీసుకురాగా అందులో తన సమస్య తీరలేదని, భూ భారతి చట్టంలోనైనా తమకు పట్టా వచ్చే అవకాశం ఉందా అని ప్రశ్నించగా కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ జోక్యం చేసుకుని ఆ సర్వే నెంబర్‌పై తనకు పూర్తిగా అవగాహన ఉందని, ఎల్ఓసి తీసుకున్నాకే పట్టా మార్పిడి చేయడానికి అవకాశం ఉంటుందని భూ భారతి చట్టంలో సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఎస్సై కొండలరావు, ఏపిఎం అశోక్ రాణి, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, గుర్రం శ్రీను, కొమ్మినేని ప్రభాకరరావు, గణేశుల రవి పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఉపాధి హామీ సిబ్బంది పెన్ డౌన్

- ప్రభుత్వం సత్వరమే నాలుగు నెలల జీతాలను చెల్లించి ఆదుకోవాలని డిమాండ్

కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది బుధవారం పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నాలుగు నెలల నుంచి జీ తాలు చెల్లించకపోవడంతో పెన్ డౌన్ తో నిరసన వ్యక్తం చేశారు.నిరసన కార్యక్రమానికి ముందు రోజు డిమాండ్ల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్, డి ఆర్ డి ఓ,ఎంపీడీ వో జీ.రవీందర్ లకు లి ఖితపూ ర్వకంగా విన్నవించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీతాలు, పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేసి చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల విధులను బహిష్కరిస్తామని ఈ సందర్భంగా ఈజీఎస్ సిబ్బంది స్పష్టం చేయడం జరిగింది.

# మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వరరావు 4వ వర్ధంతి...!

- ఇప్పుడున్న లీడర్లకి ఓనమాలు దిద్ది రాజకీయాలు నేర్పించిన సర్పంచ్‌కి ఘనంగా నివాళులు...!





వైరా,ఏప్రిల్30,ప్రభాతవార్త:

వైరా (సోమవారం) గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్‌కి బొర్రా వెంకటేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా వైరా క్రాస్ రోడ్డులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దార్న రాజశేఖర్ వర్ధంతి సభలో మాట్లాడుతూ వైరాలో ఇప్పుడున్న లీడర్లకి రాజకీయ ఓనమాలు దిద్దిన మంచి వ్యక్తి. రాజకీయ దురంధరుడు, విద్య పట్ల పేద ప్రజల పట్ల ఎనలేని ప్రేమ ఆప్యాయత కలిగిన వ్యక్తి. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసే వ్యూహ కర్త. మహనీయుడు కీర్తిశేషులు బొర్రా వెంకటేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం నర్సి రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ

వైరా,ఏప్రిల్30,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక రింగు రోడ్డు వద్ద ఇండోర్ స్టేడియంలో మే1 నుండి వేసవి శిక్షనా శిబిరం ప్రారంభిస్తున్నారు. క్రీడా నైపుణ్యం కలిగిన అర్హులైన కోచ్‌ని అంజిత్‌ని ఏర్పాటు చేసి ఇండోర్ స్టేడియంలో షటిల్, టెన్నిస్ ఇండోర్ స్టేడియంలో పిల్లలకి శిక్షణ ఇవ్వబడును. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఉదయం 5గంటల నుండి 9గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 7గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయడానికి వేసవి ఉచిత శిక్షణ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. తమ పిల్లలను మొబైల్ ఫోన్, చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, క్రీడలపై ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. వేసవి శిక్షణ పూర్తి చేసుకున్న బాలబాలికలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తారని అన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శలు

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సోషల్ మీడియా చైర్మన్ షేక్ జమాల్‌ను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శించారు. ఇటీవల ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి జమాల్‌కు గాయాలు కాగా ఆయన ఇంటికి వెళ్ళి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట దగ్గుల రఘుపతిరెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

**శేషభూషణం కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ....**

మృతిచెందిన రిటైర్డ్ ఎంఈఓ బాజోజు శేషభూషణం కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

- జెడి ఏవి విద్యార్థిని ప్రథమ స్థానం
- 12పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత

కారేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

సింగరేణి మండలం లో బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో 98.62 ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయతను ఎగరవేశారు ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 509మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 502మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సింగరేణి మండలం మాదారం జె డి ఏవి పాఠశాల చెందిన ఇరువురు విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందారు. చాగంటి మాన్విత 574 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం పొందారు. ఆర్ దత్తాత్రేయ 563 మార్కులతో ద్వితీయ స్థానం బోడ చరణ్ 550 మార్కులతో తృతీయ స్థానం పోలోజీ యశ్వంత్ నాలుగవ స్థానం సాధించారు . జె డి ఏవి పాఠశాలలో పరీక్షలు రాసిన 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 12 పాఠశాలలలో నూరు శాతం ఉత్తీర్ణత అందించారు. గాంధీనగర్ గిరిజన గురుకుల విద్యార్థి బోడ చరణ్ 559, మోడల్ స్కూల్ విద్యార్థి పోలోజు యశ్వంత్ 559 మూడో ర్యాంకు సాధించారు. తర్వాత స్థానాలలో నిర్మల స్కూల్ విద్యార్థి ఏ.శ్రీహిత 553, మోడల్ స్కూల్ విద్యార్థులు బానోత్ రమ్య 550,భూక్యా కోటేశ్వరి 545, జడ్పీహెచ్ఎస్ విద్యార్థి మాలోత్ చక్రధర్ నాయక్ 533, కేజీబీవీ విద్యార్థి సెగ్గం సమీరా 525, ఉసిరికాయలపల్లి ఆశ్రమపాఠశాల విద్యార్థి 515, జడ్పీహెచ్ఎస్ పేరుపల్లి విద్యార్థి అల్లెం లలితశ్లేష్టి 508, శ్రీ సరస్వతి విద్యాలయం విద్యార్థి 500 మార్కులు సాధించారు. కారేపల్లి మోడల్ స్కూల్ నూరుశాతం ఫలితాలతో పాటు 500 మార్కులు పైబడి 20 మంది విద్యార్థులు సాధించి సత్తాచాటారు. పరీక్షలకు 509 మంది విద్యార్థులు హాజరు కాగా 502 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి కేవలం 7 గురు ఫెయిల్ అయ్యారు.

# జేవిఆర్ఓసి, సిహెచ్‌పిని సందర్శించిన సింగరేణి డైరెక్టర్...




సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గని సిహెచ్ పి లో శైలో బంకర్ ను సింగరేణి డైరెక్టర్( పి పి ) కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు. అనంతరం ఉత్పత్తి ఉత్పాదకత మరియు రవాణా గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సంవత్సరం మొదలైన సందర్భంగా ఉత్పత్తిలో గానీ రవాణాలో గాని ఎటువంటి అంతరాయం జరగకుండా చూసుకోవాలని ముందుస్తూ ప్రణాళికలు తీసుకోవాలని డైరెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. వర్షాకాలం ఆరంభం కాకముందే ఓసి లోకి నీరు చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో అధిగమించాలని ఆయన కోరారు. రక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జే వి ఆర్ సి హెచ్ పి లో బొగ్గు రవాణా సమయంలో దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఆయన వెంట కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఎస్ ఓ టు జి ఎం జీఎం కోటిరెడ్డి ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్ ప్రాజెక్టు ఇంజనీర్ బి శ్రీనివాసరావు సిహెచ్పి ఇన్చార్జి సోమశేఖర్ ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావు మేనేజర్ ఆపరేషన్ దుర్గాప్రసాదరావు సర్వే అధికారి నరేష్ సెక్యూరిటీ అధికారి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన తహసిల్దార్, సిడిపిఓ

**- వారి సేవలు కొనియాడిన పలువురు వక్తలు...**

సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండల రెవెన్యూ అధికారి గా విధులు నిర్వహిస్తున్న కె యోగేశ్వరరావు బుధవారం పదవి విరమణ చేశారు. రెవిన్యూ శాఖలో 38 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన తాసిల్దార్ యోగేశ్వరరావు మొదటగాఈ శాఖలో ఎల్డిసి లో విధుల్లో జాయిన్ అయి అంచెలంచెలుగా వివిధ పదవులు పొందుతూ పలు ప్రాంతాల్లో విధులు నిర్వహించి చివరగా సత్తుపల్లి తాసిల్దార్ గా బుధవారం పదవి విరమణ చేశారు. రెవెన్యూ శాఖలో 38 సంవత్సరాలు పాటు సేవలందించి మంచి పేరు పొందారని కల్లూరు ఆర్ డి ఓ ఎల్ రాజేంద్ర గౌడ్ కొని ఆడారు. అనంతరం రిటైర్డ్ అవుతున్న తాసిల్దార్ యోగేశ్వర రావు ను ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు వారి సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

### సిడిపిఓని సన్మానించిన పలువురు అధికారులు..



సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ పొందుతున్న ఎన్ కనకదుర్గను ఆ శాఖ జిల్లా డిడబ్ల్యూ రాంగోపాల్ రెడ్డి తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలువురు సిడిపిఓలు సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో హాజరై ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. ఐసిడిఎస్ శాఖలో మొదటటీచర్ ఉద్యోగం నుంచి దశలవారీగా వివిధ పదవులు పొందుతూ చివరగా సత్తుపల్లిప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తూ ఆ శాఖలో 35 సంవత్సరాల పాటు కనకదుర్గ సేవలు అందించారని ఖమ్మం డి డబ్ల్యు రాంగోపాల్ రెడ్డి కొని ఆడారు. అనంతరం రిటైర్డ్ అవుతున్న సిడిపిఓ కనకదుర్గ ను సన్మానించిన వారిలో రంగారెడ్డి రిటైర్డ్ ఆర్జెడి శారద రిటైర్డ్ డి డబ్ల్యూ వరలక్ష్మి ఖమ్మం ఉపాధి కల్పనాధికారి విజేత కల్లూరు సిడిపిఓ నిర్మల జ్యోతి దమ్మపేట అశ్వరావుపేట పాల్వంచ దుమ్ముగూడెం టేకులపల్లి మణుగూరు ఇల్లెందు సిడిపిఓలు హేమ సత్య, ముత్తమ్మ,లక్ష్మీ ప్రసన్న, జ్యోతి, తార, జయలక్ష్మి, విజయ్ కుమారి, టీజీవో సంఘ నాయకుడు వెంకట పుల్లయ్య ఖమ్మం డిడబ్ల్యూ కార్యాలయం సిబ్బంది, సత్తుపల్లి ప్రాజెక్టు కార్యాలయం సిబ్బంది పలువురు ఆమెను ఘనంగా సన్మానించారు.

# పదో తరగతి ఫలితాలలో తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రభంజనం

కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:




బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల వైస్ చైర్మన్ పసుమర్తి చందర్ రావు తెలిపారు. కల్లూరు, తల్లాడ మండల స్థాయి మొదటి, రెండవ ర్యాంకులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ఈ విజయం తమ విద్యార్థులది, విద్యార్థుల తల్లిదండ్రులది, మా ఉపాధ్యాయ బృందానిది అని ఈ సందర్భంగా పసుమర్తి తెలిపారు. మండల స్థాయి ర్యాంకులతో పాటుగా 500 కు పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 23 మంది. 100 ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ షేక్ జానీ మియా, వైస్ చైర్మన్ పసుమర్తి చంద్రరావు, కరస్పాండెంట్ రంజిత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కేశవరావు, పాఠశాల యాజమాన్యం ఎండి అయూబ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, మేనేజ్మెంట్, గతంలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన ఇందిరా మేడం విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కు మాయం

**- బ్యాంక్‌లకు తహశీల్దార్ ఫిర్యాదు**

పెనుబల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కు మాయమైన సంఘటన కలకలం సృష్టించింది. లబ్దిదారులకు తెలియపరచకుండా లబ్దిదారుల సంతకం ఫోర్జరీ చేసి చెక్కును తీసుకువెళ్ళటం చర్చనీయాంశంగా మారింది. మండలంలో మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులను అధికారులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పెనుబల్లి గ్రామానికి చెందిన చీపు లక్ష్మి, కృష్ణల కుమార్తె నిహారికకు కళ్యాణలక్ష్మి చెక్కు మంజూరైంది. అయితే లబ్దిదారులకు సమాచారం ఇవ్వకపోగా చీపు లక్ష్మి సంతకాన్నే ఎక్విటెన్సి పై ఫోర్జరీ సంతకం చేసి చెక్కును గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్ళారని తెలిసింది. కళ్యాణలక్ష్మి చెక్కు మంజూరైన విషయాన్ని లబ్దిదారులకు తెలియపరచడం లేదని అధికారులు తెలపలేదని లబ్దిదారులకు చెక్కు అందజేసే సమయంలో లబ్దిదారుల ఆధార్ కార్డులు చెక్ చేసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా ఎటువంటి ఇవేమీ పాటించకపోవడం జరిగింది. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు లబ్దిదారులు సంతకాన్ని ఫోర్జరీ చేసి చెక్కును తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని తహశీల్దార్ కు బాధితులు తెలపడంతో తహశీల్దార్ గంటా ప్రతాప్ మండల కేంద్రంలోని స్థానిక బ్యాంక్ లకు సమాచారం అందజేశారు.




# పది ఫలితాల్లో మండల టాపర్‌గా రమేష్ స్కై స్కూల్ విద్యార్థిని

పెనుబల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎస్ లాస్య శ్రీ 582 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. చెన్ను హేమ సంధ్య 566, ఎస్ గాయత్రి 566 మార్కులు సాధించారు. మొత్తం 23 మంది విద్యార్థుల్లో పది మంది విద్యార్థులు 500 పైగా, 13 మంది విద్యార్థులు 415 పైగా మార్కులు సాధించి 100 ఉత్తీర్ణత సాధించినట్లు రమేష్ స్కూల్ ప్రిన్సిపాల్ కురివేటి రమేష్ బాబు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ లలితా భవాని, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కురువేటి రమేష్ బాబు, లలిత భవాని లు కృతజ్ఞతలు తెలిపారు.

## పది ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల హవా..

పెనుబల్లి, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:

మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటి మార్కుల ప్రభంజనం సృష్టించారు. ఎస్ జయ శ్రీ 579 మార్కులు,ఎం పావని 558 మార్కులు, కే,మున్న 553 మార్కులు,ఆర్ మోనిక548 మార్కులు, ఎస్కె సుహానా 547 మార్కులు, ఎస్ అక్షయ532 మార్కులు, ఎస్ లక్ష్మీ శ్రీనివాస్ 532 మార్కులు సాధించారు. ఇలాంటి మార్కులతో 20 మందికి పైగా 500 మార్కుల మార్కు దాటారు 35 మందికి480500 మధ్య మార్కులువచ్చినట్లు ప్రిన్సిపల్ టీబి రూపస్ తెలిపారు. 73 మందికి 71 మంది పాస్ అయి 97 ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థు లను ఉపాధ్యాయులను జిల్లా మరియు మోడల్ స్కూల్ఉన్నతాధికారులు అభినందించారు.

# పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలి

కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:



రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఉపాధి హామీ సిబ్బంది కు గత మూడు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని, గత సంవత్సరం మంత్రి సీతక్క ప్రకటించిన పే స్కేల్ వెంటనే అమలు చేయాలని కోరుతూ రిప్రజెంటేషన్ ను కల్లూరు యం పి ఓ (యం పి డి ఓ తరపున ) బుధవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, ఈ సి,టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో గ్లోబల్ ప్రభంజనం..

- 584 మార్కులతో జిల్లాలో రెండవ ర్యాంక్
- డివిజన్‌లోనే ప్రథమ ర్యాంక్
- 9మందికి పైగా 500 మార్కులు
- నూరు శాతం విద్యార్థులు పాస్

కూసుమంచి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :



పదో తరగతి ఫలితాల్లో కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది. అత్యధిక మార్కులతో డివిజన్ లో ప్రథమ స్థానం, జిల్లాలో రెండో స్థానంలో నిలిచి సత్తా చాటింది. మా మాటలతో కాదు.. మా ఫలితాలే మాకు నిదర్శనం అంటూ.. నిబద్ధత, ప్రణాళికలతో సాధించే ఫలితాలే నిలువుటద్దం అంటూ విజయదుందుభి మోగించింది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులైనారు. వాచేపల్లి భువన శ్రీ (గట్టుసింగారం) 584 మార్కులు సాధించి ఖమ్మం జిల్లాలోనే రెండవ ర్యాంక్ సాధించింది. అంతే కాకుండా పాలేరు డివిజన్ లో మొదటి ర్యాంక్ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకూ మంచి పేరు తెచ్చింది.. అలాగే చింతలపాటి శ్రీజ 556(జీళ్ళచెరువు), వీ శిరీష 543(గట్టుసింగారం), గార్లపాటి శివాణి 541(చౌటపల్లి), ఎండీ అస్మ షాగుప్త 530(కూసుమంచి),



ఎం కీర్తి 525(పోచారం), వీ ఛత్రపతి 523(కొత్త తండా), బీ శ్యామ్ 515(చేగొమ్మ), పీ ఉదయ్ 501(మంగళితండా) మార్కులు సాధించారు. 9మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు.

## 14 ఏళ్ళుగా నూరుశాతం ఫలితాలు..

కూసుమంచి మండలకేంద్రంలో 2011 సంవత్సరంలో గ్లోబల్, రెయిన్ బో స్కూల్ ను స్థాపించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు పదోతరగతి పరీక్షల ఫలితాల్లో ఓటమి అంటూ లేకుండా దూసుకుపోతున్నట్లు యాజమాన్యం తెలుపుతున్నారు. 14సంవత్సరాలుగా ప్రతి ఏడాది నూరు శాతం ఫలితాలు వస్తున్నాయి.

## సంబరాలు చేసిన స్కూల్ యాజమాన్యం..

పది ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చినందుకు పాఠశాలలో కరస్పాండెంట్ ఎండీ ఇర్షాద్ ఆధ్వర్యంలో బాణా సంచాకాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన దగ్గరనుంచి విజయాల పరంపర కొనసాగుతుందన్నారు. ఈ ఘనత సాధించడానికి కారణం విద్యా ప్రణాళిక, ఉత్తమ ఉపాధ్యాయ బృందమన్నారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు, అభినందనలు తెలిపారు.




# వరి రైతులను వెంటనే ఆదుకోవాలి..

- రెవెన్యూ మంత్రి పొంగులేటికి సీపీఎం వినతి

కూసుమంచి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :



వరి పండించిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సీపీఎం అనుబంధ తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. బుధవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంకు వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రైతు సంఘం నాయకులు కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కూసుమంచి మండలంలో ఈ సంవత్సరం యాసంగి పంటగా 16 వేల ఎకరాల్లో వరి పండించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పగా సన్న వడ్లను పండించాలని రైతులు ఎకరాకి 40 బస్తాల వరకు పంటను పండించారని, అట్టి పంటను రైతులు అనేక కష్టాలు పడి ఆరబెట్టి ఐకేపీ ద్వారా ప్రభుత్వానికి అమ్ముటకు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి వడ్లను సక్రమంగా కాటాలు వేయకుండా లారీలు లేవని, బస్తాలు లేవని రైతుల్ని తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నారని, కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. బుధవారం కూసుమంచి మండలంలో కురిసిన అకాల వర్షానికి వరి పంట తడిసిపోయి, దెబ్బతినేటట్టు ఉందన్నారు. పంట సరిగా ఎండ లేదని, క్వింటాకు ఆరేడు కేజీలు తరుగు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు అయిన వాటికి సంబంధించి బోనస్ లు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎక్కువ మొత్తంలో లారీలు తీసుకువచ్చి రైతాంగం పండించిన వారిని వెంటనే కాంటాలు వేచి రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తాం. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ రైతు సంఘం కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేయగా, ఈ సందర్భంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులు ఎలాంటి ఇబ్బందిపడకుండా కచ్చితంగా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీనిచ్చారు. రైతులకు ఏ ఒక్కరికి కష్టం రాకుండా చూస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్ రావు, శీలం గురుమూర్తి, మల్లేపల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పైన ఉన్న అభిమానాన్ని ఎవ్వరూ తొలగించలేరు..

-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడి

నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ జెండాలను, తోరణాలను తొలగించినంత మాత్రాన ప్రజల మనస్సులో బిఆర్ఎస్ పైన ఉన్న అభిమానాన్ని ఎవ్వరు తొలగించలేరని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యన్నబోయిన శ్రీను వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ జెండాలను, తోరణాలను తొలగించడంను వారు తీవ్రంగా ఖండించారు. బుధవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. =ఏ రాజకీయ పార్టీ అయినా తమ పార్టీ కార్యక్రమాలు ఉన్నప్పుడు ఫ్లెక్సీలు, జండా తోరణాలు ఏర్పాటు చేయడం సర్వసాధారణమని వారు అన్నారు. మంత్రి పర్యటన ఉన్నదని, మంత్రి మెప్పు పొందేందుకు కొందరు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పక్షపాత వైఖరితో బిఆర్ఎస్ జండాలు, తోరణాలను తొలగించడం అన్యాయమని వారు అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ కానీ, ప్రజలకు ఏవిధంగా ఆటంకం, ఇబ్బందులు కాని ఏమి లేవని వారు అన్నారు. ఒకవేళ బిఆర్ఎస్ జండాలు, తోరణాలు తొలగించాల్సి వస్తే, కనీసం అటువంటి సమాచారం తమకు తెలియచేస్తే వాటిని తామే తొలగిస్తామని వారు చెప్పారు. ఒక రాజకీయ పార్టీ కోసమో, ఎవ్వరి మెప్పు కోసమో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇటువంటి పనులు చేయడం ధారుణమని వారు అన్నారు. గ్రామాలలో ప్రజలకు మేలు చేసే ఒడుకు ఎన్నో మంచి పనులు ఉన్నాయని. అవన్నీ వదిలి పెట్టి బిఆర్ఎస్ జండాలు, తోరణాలు తొలగించే పనులు చేపట్టడం మూర్ఖత్వానికి నిదర్శనమని వారు చెప్పారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తే ప్రజలు హర్షిస్తారని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, పగిడిమర్రి అజయ్, అనగాని నర్సింహారావు, నంబూరి సత్యనారాయణ, శీలం వెంకటలక్ష్మీ, గొలుసు రవి, ఎండి వాజిద్, ఎస్.కె.హుస్సేన్, పగిడికత్తుల రాంబాబు, కుక్కల సామేలు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం

నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



నేలకొండపల్లి మండలంలో బుధవారం ఉదయం 11గంటల సమయంలో కురిసిన అకాల వర్షం వలన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఆకస్మిక వర్షం వలన గ్రామాలలో రోడ్ల పైన ఆరబోసిన ధాన్యం రాసులు, తూకం వేసిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిచి ముద్ద అయిపోయాయి. సరైన సమయానికి ధాన్యం కొనుగోళ్ళు జరగక పోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న నిర్లక్ష వైఖరి వలన రైతాంగం అన్యాయంగా నష్టపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవ్వడం వలన ఈ అకాల వర్షానికి ధాన్యం తడిచి ముద్ద అపోయిందని రైతులు వాపోతున్నారు. రోడ్ల పైన ఆరబోసిన ధాన్యంను కాపాడుకునేందుకు కూడా రైతులకు టార్పాలిన్‌లు దొరకని పరిస్థితి నెలకొందని అన్నదాలు ఆందోళన చెందుతున్నారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను కొందరు రైతులు తమకు దొరికిన పట్టాలతో తడిచిన ధాన్యం బస్తాలను కాపాడుకునేందుకు ప్రయాత్నాలు చేసారు. రోడ్ల పైన ఆరబోసిన ధాన్యంలో చేరిన వర్షం నీరును బయటకు పంపి తడిచిన ధాన్యం కాపాడుకునేందుకు మరి కొందరు రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని రైతాంగం కోరుతున్నారు.

# పదవ తరగతిలో 92.32 శాతం ఉత్తీర్ణత

నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షల ఫలితాలలో నేలకొండపల్లి మండలం నందు 92.32 శాతం ఫలితాలను విద్యార్థులు సాధించారని నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఎంఇవో బి.చలపతిరావు మాట్లాడుతూ నేలకొండపల్లి మండల నందు పదవ తరగతి పరీక్షలను 456మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 421 మంది ఉత్తీర్ణులైనారని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో 275 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 240 మంది ఉత్తీర్ణులై 87శాతం సాధించారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 78మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 77మంది ఉత్తీర్ణులై 99 శాతంను సాధించారు. అలాగే, ప్రయివేట్ పాఠశాలలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

# పిఎం విశ్వకర్మ పథకంను సద్వినియోగం చేసుకోండి

-మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



పిఎం విశ్వకర్మ పథకంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. బుధవారం కొత్తకొత్తూరు గ్రామం నందు పిఎం విశ్వకర్మ పథకం కిట్టులను ఆయన లబ్దిదారులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజేపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం..





**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**సీఎంఆర్ఎఫ్ కింద రూ.1070 కోట్ల ఆర్థిక సహాయం..**


**71 మంది లబ్ధిదారులకు రూ.23.33 లక్షల చెక్కులు పంపిణీ**

కూసుమంచి, ఏప్రిల్30, (ప్రభాతవార్త) : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామినిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో రూ.1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 23 లక్షల 33 వేల రూపాయలు, 35 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కూసుమంచి మండల ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అవాంతరాలు కలగకుండా చూడాలి

**యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ - ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యాలయం నుండి కొనసాగుతున్న వీడియో కాన్ఫరెన్స్ - వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



కొత్తగూడెం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త: యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ రూపొందించిన విధి విధానాలను విస్తరిస్తున్న పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ ధాన్యం కొనుగోళ్ల సునిశితమైన అంశం,ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూసుకోవాలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిరానున్న 1520 రోజులు ధాన్యం కొనుగోళ్ల ఉధృతంగా ఉంటాయిఈ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలిగోడౌన్‌లు అందుబాటులో లేని చోట అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం తరలించాలి 54.89 లక్షల ఎకరాల్లో రబీ సాగు137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా 70.13 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలుఅందుబాటులో సరిపడా గన్నీ బ్యాగులురాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం202122 ను పోల్చి చూస్తే ఈ రబీ సీజన్ లో అదనంగా 1,772 కొనుగోలు కేంద్రాలు ప్రారంభంసన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులుధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులు,

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా సన్నా మరియు దొడ్డు ధాన్యం కొనుగోలుకు వేరువేరు గా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారులు రుక్మిణి, త్రినాథ్ బాబు, సహకార శాఖ అధికారి కుర్షిద్ మరియు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త: బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి, శివ కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు, దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు.

## జిల్లా స్థాయి నీరు, పారిశుద్ధ్య మిషన్ సమీక్షా సమావేశం

**పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**



కొత్తగూడెం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ సమీక్ష సమావేశంను బుధవారం ఐడిఓసి కార్యాలయం డి ఆర్ డి ఓ కార్యాలయం నందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో నీరు మరియు పారిశుద్ధ్య అమలు, మరుగుదొడ్ల నిర్మాణం మరియు వినియోగం, ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ కార్యక్రమాల ద్వారా వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఎద్దటి లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల పెంపొందించేందుకుగాను జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు మరియు రైతు వేదికలు అన్నిటిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు మరియు విద్యుదీకరణ పనులు త్వరితను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మరియు ఆసుపత్రుల్లో మహిళలు, గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు శానిటేషన్, పారిశుధ్యం పై అవగాహన కల్పించాలన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాల నందు ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు మరియు పాఠశాల విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాల సేకరణ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు పాఠశాలలలో ఇన్సులిన్ ప్లాంట్స్, తులసి, లెమన్ గ్రాస్, తిప్పతీగ తదితర ఔషధ మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్స్ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఫామ్ పాండ్స్ నిర్మాణం ఉచితంగా నిర్మించవచ్చు అన్నారు. భూగర్భ జలాలు పెంపొందించడం కోసం ఫామ్ పాండ్స్ నిర్మాణాలు తప్పనిసరి అన్నారు. ఈ సంవత్సరం కనీసం 10,000 ఫామ్ పాండ్స్ నిర్మించడమే లక్ష్యం అన్నారు. రైతు వేదికలలో ఇంకుడు గుంతలతో పాటు ప్లాంటేషన్ చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులు మరియు పంచాయతీలలో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ ఏడి రమేష్, ఇరిగేషన్ ఈఈ అర్జున్ రావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.